



Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్: మొఘల్ ఇర్షాద్ బేగ్



IRS PUBLICATIONS

irspublications12@gmail.com



అన్నమయ్య జిల్లా | సంపుటి: 01 | సంచిక : 306 | ఆదివారం 24 మే 2026 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi


## ఇంధన సహకార విస్తరణే లక్ష్యం

- అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో
- భారత్‌కు కావల్సినంత చమురు ఇస్తామని వ్యాఖ్యలు

2లో



మోడీ ప్రభుత్వం పౌరులను

## దోచుకుంటుంది..

- చమురు కంపెనీల లాభాల గురించే పట్టించుకుంటుంది : కాంగ్రెస్

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

పెట్రోల్ డీజిల్ ధరలను కేంద్రం మరోసారి పెంచి సామాన్యుడి నడ్డి విరిచింది. ఈ ధరల పెంపుపై మోడీ ప్రభుత్వంపై కాంగ్రెస్ తీవ్రంగా మండిపడింది. ప్రధాని నరేంద్ర మోడీ చమురు కంపెనీల ప్రయోజనాలకు ప్రాధాన్యతనిస్తూ.. సామాన్య ప్రజలపై భారం మోపుతున్నారని ఆరోపించింది. ఈ మేరకు కాంగ్రెస్ అధికారిక ఖాతా ఎక్స్‌లో పోస్టు చేసింది. 'మెహంగై మాన్ మోడీ గత

- మిగతా 2లో..





## ఎవరెస్టు యాత్రలో విషాదం

- మృతులిద్దరూ తెలుగు రాష్ట్రాలవారే..

లద్దాక్- సూర్య వాస్తవం

ఎవరెస్టు పర్వతారోహణ ముగించుకొని దిగువకు వస్తున్న క్రమంలో ఇద్దరు భారతీయులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. మృతుల్లో ఒకరైన సందీప్ ఆరే (46) స్వస్థలం ఆంధ్రప్రదేశ్‌లోని హిందూపుర్. అయితే, ఆయన అమెరికాలో స్థిరపడినట్లు

- మిగతా 2లో..



## 'కాక్రోచ్ జనతా పార్టీ' ఎక్స్ ఖాతా సస్పెండ్..

- ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం
- కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్

తిరువనంతపురం - సూర్య వాస్తవం

'కాక్రోచ్ జనతా పార్టీ'కి చెందిన ఎక్స్ ( ట్విట్టర్) ఖాతాను సస్పెండ్ చేయడంపై కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్ తీవ్రంగా స్పందించారు. యువతలో పెరుగుతున్న అసమ్మతి పట్ల భారతీయ జనతా పార్టీ (బిజెపి) భయాన్ని ఇది బహిర్గతం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. "'కాక్రోచ్ జనతా పార్టీ' ఎక్స్ ఖాతాను సస్పెండ్ చేయడం యువతలో

- మిగతా 2లో..

# సంజీవనితో.. సమగ్ర సేవలు

- ఆగస్టు 15 కు రాష్ట్రవ్యాప్తంగా అమలు
- చిత్తూరు జిల్లాలో సీఎం చంద్రబాబు వెల్లడి

చిత్తూరు - సూర్య వాస్తవం




సంజీవని పథకం ద్వారా ప్రజలకు సమగ్ర ఆరోగ్య సేవలను అందించడమే లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. శనివారం ఆయన చిత్తూరు జిల్లా యాదమరి మండలం కండ్రిగ గ్రామంలో సంజీవని పథకాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఆగస్టు 15 నాటికి రాష్ట్ర వ్యాప్తంగా సంజీవని సేవలు అందుబాటులోకి తెస్తామన్నారు. ప్రజల ఆరోగ్యం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్య మని తెలిపారు. 'ఆరోగ్యమే మహాభాగ్యం- అనే భావనతో సంజీవని పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. గత ఏడాది కుప్పంలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించిన ఈ పథకాన్ని ప్రస్తుతం చిత్తూరు జిల్లాకు విస్తరించామని, రాష్ట్ర వ్యాప్తంగా ఆగస్టు 15లోగా పూర్తి స్థాయిలో అమలు చేస్తామని ప్రకటించారు. ఈ పథకం కింద ప్రతి ఒక్కరి డిజిటల్ హెల్త్ రికార్డు రూపొందిస్తామన్నారు. గ్రామ స్థాయిలోనే 42 రకాల వైద్య పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామని, ఎఐ ఆధారిత వైద్య సలహాలు, వర్చువల్ కన్సల్టేషన్, డాక్టర్ ఫాలోఅప్ సేవలు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. ప్రతి కుటుంబానికీ భవిష్యత్తులో ఫ్యామిలీ డాక్టర్ వ్యవస్థను తీసుకువస్తామన్నారు. ప్రతి పౌరుడికీ రూ.2.5 లక్షల వరకు ఆరోగ్య బీమా సదుపాయం కల్పిస్తున్నామని, అవసరమైతే ఎన్‌టిఆర్ వైద్య సేవ, సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.25 లక్షల వరకు వైద్య సహాయం అందిస్తున్నామని తెలిపారు. మంచి ఆహారం, వ్యాయామం, యోగ, ధ్యానం, ప్రాణాయామం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రజలకు సూచించారు.

**హార్టికల్చర్ కేంద్రంగా రాయలసీమ**

రాయలసీమలో పరిశ్రమలు, డేటా సెంటర్లు, డ్రోన్ సిటీలు,

- మిగతా 2లో..



## చైనా బొగ్గు గనిలో భారీ పేలుడు..

- 90 మంది మృతి
- ప్రమాద సమయంలో 247 మంది కార్మికులు

బీజింగ్ - సూర్య వాస్తవం

చైనాలోని ఓ బొగ్గు గనిలో సంభవించిన భారీ పేలుడులో సుమారు 90 మంది కార్మికులు తమ ప్రాణాలను కోల్పోయారు. పలువురు ఇంకా భూగర్భంలో చిక్కుకుపోయి నట్లు స్థానిక మీడియా వెల్లడించింది. ఇటీవల కాలంలో చైనాలో జరిగిన అతిపెద్ద పారిశ్రామిక ప్రమాదాల్లో ఇదొకటిగా ప్రభుత్వ మీడియా పేర్కొంది. షాన్సీ ప్రావిన్స్‌లోని టోంగాజ్ గ్రూప్‌కు చెందిన లియుషెన్యు బొగ్గు గనిలో శుక్రవారం(మే 22వ తేదీ) రాత్రి 7:29 గంటలకు ఈ పేలుడు సంభవించినట్లు ప్రభుత్వ వార్తా సంస్థ వెల్లడించింది. ప్రమాదం జరిగిన సమయంలో మొత్తం 247 మంది కార్మికులు భూగర్భంలో పనిచేస్తున్నట్లు సమాచారం. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న రెస్క్యూ బృందాలు, అక్కడ చిక్కుకున్న చాలా మందిని శనివారం ఉదయం నాటికి సురక్షితంగా బయటకు తీసుకొచ్చాయి. అయినప్పటికీ 82 మంది మృతిచెందినట్లు అధికారులు ధ్రు వీకరించారు.

**గల్లంతైన వారి కోసం గాలింపు**

ఇదిలా ఉండగా మరో తొమ్మిది మంది కార్మికుల ఆచూకీ ఇంకా తెలియాల్సి ఉందని

- మిగతా 2లో..



## మహానాడు పండుగలా జరపాలి..

- అందరం కలిసికట్టుగా పనిచేయాలి: మంత్రి నారా లోకేశ్
- ఈ నెల 27, 28 తేదీల్లో టీడీపీ మహానాడు
- క్లస్టర్ల స్థాయిలో వర్చువల్‌గా హైబ్రిడ్ పద్ధతిలో నిర్వహణ
- 'స్త్రీ శక్తి మహానాడు' థీమ్‌తో కార్యక్రమాలు
- పార్టీ శ్రేణులను ఏకం చేసి, స్థానిక ఎన్నికలకు సన్నద్ధం కావాలని లోకేశ్ పిలుపు
- మహానాడు విజయవంతానికి ఐక్యంగా పనిచేయాలని దిశానిర్దేశం

2లో

## గుట్టలో రూ.99.55 కోట్లతో అభివృద్ధి పనులు

- సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన
- టెంపుల్ సిటీలో రూ. 43.80 కోట్లతో వేద పాఠశాల పనులకు భూమిపూజ
- నరసింహున్ని దర్శించుకున్న ముఖ్యమంత్రి, మంత్రులు

యాదగిరిగుట్ట/భువనగిరి- సూర్య వాస్తవం



ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రమైన యాదగిరి గుట్టలో రూ.99.55 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శనివారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం యాదగిరి లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్నారు. ఉదయం 8:50 నిమిషాలకు హెలికాప్టర్‌లో యాదగిరిగుట్టకు చేరుకున్న సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణలోనే అతిపెద్ద వేద పాఠశాల సముదాయ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు కొండా సురేఖ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, అడ్లూరి లక్ష్మణ్‌కు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఘనంగా స్వాగతం పలికారు. టెంపుల్ సిటీలో రూ.43.80 కోట్లతో నిర్మించనున్న

- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

# మోడీ ప్రభుత్వం పౌరులను దోచుకుంటుంది..

(మొదటి పేజీ తరువాయి)

తొమ్మిది రోజుల్లో పెట్రోల్ డీజిల్ ధరల్ని రూ. 5 రూపాయల మేర పెంచారు. ఈరోజు మరోసారి పెట్రోల్‌పై 94 పైసలు, డీజిల్‌పై 95 పైసల్ని పెంచారు. మోడీకి చమురు కంపెనీల లాభాలపై మాత్రమే శ్రద్ధ ఉంది. ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వాలు తమ ప్రజలకు ఉపశమనం కలిగిస్తుండగా, మోడీ ప్రభుత్వం మాత్రం తన సొంత పౌరులను దోచుకోవడంలో నిమగ్నమై ఉంది. కనీసం ప్రజల సంక్షేమం గురించి ఆలోచించండి, ఇంకెంతకాలం పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరిస్తారు?" అని ఆ కాంగ్రెస్ ఎక్స్ పోస్టులో మోడీని ప్రశ్నించింది.

# చైనా బొగ్గు గనిలో భారీ పేలుడు..

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు తెలిపారు. వారిని గుర్తించేందుకు సహాయక బృందాలు గాలింపు చర్యలను కొనసాగిస్తున్నాయని అన్నారు. సంఘటనా స్థలంలో భారీ సంఖ్యలో అంబులెన్స్‌లు, రెస్క్యూ సిబ్బంది మోహరించాయి. ప్రభుత్వ ప్రసార సంస్థ, సిసిటివి విడుదల చేసిన వీడియోల్లో హెల్మెట్లు ధరించిన సహాయక సిబ్బంది స్ట్రెచర్‌లపై గాయపడిన వారిని తరలిస్తున్న దృశ్యాలు కనిపించాయి. గాయపడిన వారికి అత్యవసర వైద్యసేవలు అందించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.

**అధ్యక్షుడు జిన్‌పింగ్ ఆదేశాలు**

ఈ ఘటనపై చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ స్పందించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని, ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. "అన్ని ప్రాంతాలు, విభాగాలు ఈ ప్రమాదం నుంచి గుణపాఠం నేర్చుకోవాలి. పని ప్రదేశ భద్రత విషయంలో ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలి. ఇలాంటి భారీ ప్రమాదాలు మళ్లీ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి" అని పేర్కొన్నారు.

**కార్బన్ మోనాక్సైడ్ లీక్**

ప్రాథమిక దర్యాప్తులో గనిలో కార్బన్ మోనాక్సైడ్ వాయువు స్థాయిలు ప్రమాదకర స్థాయికి చేరుకున్నట్లు గుర్తించినట్లు ప్రభుత్వ మీడియా తెలిపింది. ఈ వాయువు అత్యంత విషపూరితమైనది అలాగే ఎటువంటి వాసన లేనిదిగా పరిగణిస్తారు. పేలుడుకు కారణమైన కంపెనీకి బాధ్యత వహిస్తున్న ఓ వ్యక్తిని అధికారులు అదుపులోకి తీసుకున్నట్టు స్థానిక మీడియా తెలిపింది.

# ఎవరెస్టు యాత్రలో విషాదం

(మొదటి పేజీ తరువాయి)

తెలిసింది. మరో పర్వతారోహకుడు అరుణ్‌కుమార్ తివారి (53) ఉత్తర్ ప్రదేశ్‌కు చెందినప్పటికీ హైదరాబాద్‌లో స్థిరపడిన వ్యక్తిగా తెలుస్తోంది. అయితే, వీరిద్దరూ సాఫ్ట్‌వేర్ రంగంలో ఉండటం గమనార్హం. సందీప్ ఆరే సమీప బంధువు తెలిపిన వివరాల ప్రకారం.. మే 20వ తేదీన సందీప్ ఎవరెస్టును అధిరోహించాడు. మరుసటి రోజు తీవ్ర అనారోగ్యానికి గురైన ఆయన ప్రాణాలు కోల్పోయారు. సాహస యాత్రలంటే ఇష్టపడే సందీప్.. కిలిమంజారో వంటి అనేక పర్వత శిఖరాలను అధిరోహించాడు. అయితే, ఆయన తల్లిదండ్రులకు మాత్రం ఈ యాత్రలంటే ఇష్టం లేదని సమాచారం.

**ఎవరెస్టుపై వందేమాతరం**

ఓ ఐటీ కంపెనీలో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న అరుణ్‌కుమార్ తివారికి పర్వతారోహణలో ఎంతో అనుభవముంది. రష్యా, అమెరికా, అర్జెంటీనాల్లోని ఎత్తైన పర్వతాలను విజయవంతంగా అధిరోహించారు. ఈయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. తాజాగా ఎవరెస్టును అధిరోహించిన తర్వాత కిందకు దిగే క్రమంలో వీరిద్దరు అలసిపోయి ఉండవచ్చని నేపాల్ ఎక్స్‌పెడిషన్ ఆపరేటర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రిషి భండారీ పేర్కొన్నారు. వారి గైడ్‌లు తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ వారిని కాపాడలేకపోయారని చెప్పారు. వీరిద్దరి మృతదేహాలను కిందకు తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు

# 'కాక్రోచ్ జనతా పార్టీ' ఎక్స్ ఖాతా సస్పెండ్..

(మొదటి పేజీ తరువాయి)

పెరుగుతున్న అసమ్మతి పట్ల బిజెపి భయాన్ని బహిర్గతం చేస్తుంది. నిరుద్యోగం, అసమానత, దోపిడీకి వ్యతిరేకంగా జరిగే నిరసనలను నిరంకుశ చర్యల ద్వారా అణచివేయలేరు. ప్రజాస్వామ్య స్వరాలను అణచివేయడం రాజ్యాంగ స్ఫూర్తికి, ప్రజాస్వామ్యానికే విరుద్ధం." అని విజయన్ ట్వీట్ చేశారు. నిరుద్యోగం, అసమానతలు, దోపిడీకి వ్యతిరేకంగా యువత వ్యక్తం చేస్తున్న నిరసనలను అణచివేయడానికి నిరంకుశ చర్యలు పనికిరావని విజయన్ స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య స్వరాలను అణచివేయడం భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్య మౌలిక సూత్రాలకు విరుద్ధమని ఆయన ఉద్ఘాటించారు. ఈ చర్య బిజెపిలో పెరుగుతున్న భయాన్ని సూచిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

# నాణ్యతతో కూడిన ఓటర్ల జాబితా సిద్ధం చేసేందుకు అందరూ సహకరించండి

## కమిషనర్ (ఎఫ్.ఏ.సి.) శారదా దేవి

**తిరుపతి - సూర్య వాస్తవం**

నాణ్యత పారదర్శకతతో కూడిన ఓటర్ల జాబితా సిద్ధం చేసేందుకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సి.), నియోజక వర్గ ఓటర్ నమోదు అధికారి శారదా దేవి పిలుపునిచ్చారు. ఎన్నికల కమిషన్ పిలుపు మేరకు శనివారం సాయంత్రం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ూ×=- ప్రత్యేక సమగ్ర సవరణ) కార్యక్రమం ఫై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నియోజక వర్గ ఓటర్ నమోదు అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజక వర్గ ఓటర్ నమోదు అధికారి మాట్లాడుతూ పారదర్శకమైన, నాణ్యమైన ఓటర్ల జాబితా సిద్ధం చేసేందుకు అందరూ సహకరించాలని తెలిపారు. స్పెషల్ ఇంటెన్సీ రివిజన్ కార్యక్రమం నాణ్యతగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ క్రింద తెలిపిన షెడ్యూల్ మేరకు క్రమం తప్పకుండా పాటించాలని ఆదేశించారు.

# సంజీవనితో.. సమగ్ర సేవలు

(మొదటి పేజీ తరువాయి)

ఏరోస్పేస్ హబ్‌లు, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని చంద్రబాబు తెలిపారు. హార్టికల్చర్ రంగంలో రాయలసీమను ప్రపంచ స్థాయి కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు. రాష్ట్రంలో నీటి వనరుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, హంద్రీ--నీవా, గాలేరు--నగరి, సోమశిల--స్వర్ణముఖి లింక్ కాలువ వంటి ప్రాజెక్టులను పూర్తి చేసి రాయలసీమను సస్యశ్యామలం చేస్తామని తెలిపారు.

**ఎల్‌నినోతో తక్కువ వర్షాలు**

ఈ ఏడాది వాతావరణంలో మార్పులు వచ్చాయని, ఎల్‌నినో కారణంగా వర్షాలు తగ్గుతాయని అంచనాలు వచ్చాయని చంద్రబాబు తెలిపారు. ఈ సంక్షోభాన్ని సవాలుగా తీసుకుని ముందుకెళతామన్నారు. రాష్ట్రానికి 23 నెలల్లో 23 లక్షల కోట్ల పెట్టుబడులను తీసుకొచ్చామని, 23 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించే బాధ్యత ఈ ప్రభుత్వానిదని తెలిపారు. పుట్టపర్తిలో యుద్ధ విమానాల తయారీ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశామన్నారు. యుద్ధాల్లో పాల్గొనే జెట్ విమానాల తయారీ కేంద్రంగా పుట్టపర్తి మారుతోందన్నారు. తిరుపతిలో త్వరలో బుల్లెట్ మోటార్ సైకిల్ తయారీ పరిశ్రమ వస్తుందని తెలిపారు. రాయలసీమలో ఉక్కు పరిశ్రమ, సిమెంట్ ఫ్యాక్టరీలు రానున్నాయన్నారు. వచ్చే నెలలో బంగారం గనులను కర్నూలు జిల్లాలో ప్రారంభించనున్నామని తెలిపారు. రాయలసీమను లక్ష కోట్ల రూపాయలతో హార్టీకల్చర్ హబ్‌గా మారుస్తామన్నారు. పశ్చిమాసియా యుద్ధం వల్ల వంటగ్యాస్ కొరత వచ్చిందని, పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయని, ఈ సవాళ్లను ఎదుర్కోవాలన్నారు. అధికారులు ప్రజలకు జవాబుదారీతనంతో పనిచేయాలని, పనితీరును డిజిటల్‌గా మానిటరింగ్ చేస్తామని తెలిపారు. వివిధ శాఖల్లో మెరుగైన పనితీరు కనబరిచిన అధికారులను సభలో చంద్రబాబు అభినందించారు. కార్యక్రమంలో ఎంపి దగ్గుమల్ల ప్రసాదరావు, ఎమ్మెల్యే మురళీమోహన్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, టాటా సంస్థ సిఇఒ గిరీష్ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

# ఇంధన సహకార విస్తరణే లక్ష్యం

- అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో
- భారత్‌కు కాల్సినంత చమురు ఇస్తామని వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ - సూర్య వాస్తవం**

ప్రస్తుతం భారత్‌లో తొలిసారిగా పర్యటిస్తున్న అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో శనివారం ప్రధాని మోడీతో భేటీ అయ్యారు. భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ కూడా రూబియో వెంట వున్నారు. భద్రత, వాణిజ్యం, కీలకమైన సాంకేతికతలపై మోడీతో రూబియో చర్చలు జరిపారు. ఇంధన సహకార విస్తరణే లక్ష్యంగా ఈ పర్యటన సాగుతోంది. భారత్‌లో పర్యటనకు బయలుదేరడానికి ముందుగానే రూబియో ఈ విషయం స్పష్టం చేశారు. భారత్‌లో నాలుగు రోజుల పాటు పర్యటించనున్న రూబియో శనివారం ఉదయమే కోల్‌కతా చేరుకున్నారు. అక్కడ సెయింట్ థెరిస్సా మిషనరీస్ ఆఫ్ చారిటీ ప్రధాన కార్యాలయం మదర్ హౌస్‌ను సందర్శించారు. అక్కడ 1950లో మదర్ థెరిస్సా ఏర్పాటు చేసిన, చారిటీ నిర్వహణలో వున్న నిర్మలా శిశుభవన్‌ను కూడా రూబియో దంపతులు సందర్శించారు. ఆ తర్వాత ఢిల్లీ చేరుకున్నారు. జైపూర్, ఆగ్రాల్లో కూడా రూబియో పర్యటించనున్నారు. అమెరికా-భారత్‌లమధ్య భద్రత, వాణిజ్యం, కీలకమైన సాంకేతికతలతో సహా పలు రంగాల్లో సహకారాన్ని మరింత బలోపేతాన్ని చేసేందుకు గల మార్గాలపై ఫలవంతమైన చర్చలు జరిపామని గోర్ తన ఎక్స్ పేజీలో తెలిపారు. అలాగే స్వేచ్ఛాయుతమైన, పారదర్శక ఇండో-పసిఫిక్ చొరవను మరింత ముందుకు తీసుకెళ్ళడంపై కూడా చర్చించామన్నారు. అమెరికాకు భారత్ చాలా ముఖ్యమైన భాగస్వామి అని గోర్ వ్యాఖ్యానించారు. గోర్ కోల్‌కతాలో రూబియోకు స్వాగతం పలికారు. రూబియో ఈ నాలుగు రోజుల పర్యటనలో విదేశాంగ మంత్రి జై శంకర్‌తో సమావేశమవుతారు. క్వాడ్ విదేశాంగ మంత్రుల సమావేశానికి కూడా ఆయన హాజరవుతారు. రూబియోతో సమావేశానంతరం మోడీ కూడా ఎక్స్‌లో పోస్టు పెట్టారు. రూబియోతో భేటీ కావడం సంతోషంగా వుందని వ్యాఖ్యానించారు. భారత్-అమెరికా సమగ్ర అంతర్జాతీయ వ్యూహాత్మక భాగస్వామ్యంలో సుస్థిర పురోగతిపై ఇరువురం చర్చించినట్లు మోడీ తెలిపారు. అలాగే ప్రాంతీయ, అంతర్జాతీయ శాంతి, భద్రతలకు సంబంధించిన అంశాలపై కూడా చర్చలు జరిపామన్నారు. అంతర్జాతీయ ప్రయోజనాల కోసం ఇరు దేశాలు కలిసి పనిచేస్తాయని చెప్పారు. త్వరలో అమెరికా రావాల్సిందిగా ప్రధాని మోడీకి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తరపున రూబియో ఆహ్వానం అందచేశారని గోర్ చెప్పారు. ఇరాన్ విషయంలో అమెరికాకు సాయం చేయడానికి నాటో తిరస్కరించడాన్ని రూబియో తీవ్రంగా నిరసించారు. అమెరికా భద్రతకు వారిచ్చే విలువ ఏమిటని ప్రశ్నించారు. ఇంధన సహకారాన్ని విస్తరించుకోవడంపై భారత్‌తో చర్చలు జరపనున్నట్లు గురువారం రూబియో ప్రకటించారు. "వారు కొనుగోలు చేసేంత ఇంధనాన్ని మేం విక్రయించాలని భావిస్తున్నాం. అమెరికా ఉత్పాదన, ఎగుమతులు చారిత్రక స్థాయిలో వున్నాయని భావిస్తున్నాం." అంటూ భారత్ పర్యటనకు బయలుదేరడానికి ముందుగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వ్యాఖ్యానించారు. క్వాడ్ పట్ల నిబద్ధతతో వున్నట్లు రూబియో ప్రకటించారు. భారత్, జపాన్, ఆస్ట్రేలియాలతో సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడానికి అమెరికా కట్టుబడి వుందని తెలిపారు. మంగళవారం క్వాడ్ విదేశాంగ మంత్రుల సమావేశం జరగనుంది. స్వేచ్ఛాయుతమైన, పారదర్శక ఇండో-పసిఫిక్ ప్రాంతంపై చర్చలే ప్రధాన ఎజెండాగా వుంది.

# మహానాడు పండుగలా జరపాలి..

**అమరావతి- సూర్య వాస్తవం**

తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే మహానాడును ఈసారి క్లస్టర్ల స్థాయిలో ఒక పండుగ వాతావరణంలో, కలిసికట్టుగా విజయవంతం చేయాలని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. హైబ్రిడ్ విధానంలో ఈ నెల 27, 28 తేదీల్లో జరగనున్న మహానాడు సన్నాహకాలపై రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1,875 క్లస్టర్ ఇంఛార్జ్‌లతో ఆయన ఆన్‌లైన్ ద్వారా సమావేశమై దిశానిర్దేశం చేశారు. ఈసారి మహానాడును 'స్త్రీ శక్తి మహానాడు' అనే థీమ్‌తో నిర్వహిస్తున్నామని, మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.

**హైబ్రిడ్ విధానంలో నిర్వహణ**

వాస్తవానికి ఈసారి మహానాడును నెల్లూరులో అత్యంత ఘనంగా మూడు రోజుల పాటు నిర్వహించాలని పార్టీ భావించింది. అయితే, అంతర్జాతీయ పరిస్థితుల దృష్ట్యా ఇంధన పొదుపు చర్యలు చేపట్టాలన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునకు స్పందించి, ఈసారి హైబ్రిడ్ విధానంలో మహానాడును రెండ్రోజులు నిర్వహించాలని నిర్ణయించినట్లు లోకేశ్ వివరించారు. దీని ప్రకారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగే ప్రధాన కార్యక్రమంలో పొలిట్‌బ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొంటారు. అదే సమయంలో రాష్ట్రవ్యాప్తంగా 1,875 క్లస్టర్ కేంద్రాల్లో వర్చువల్‌గా మహానాడు కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ప్రతి క్లస్టర్ కేంద్రంలో ఎల్ఈడీ టీవీ, స్పీకర్లు వంటి సాంకేతిక ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

**క్లస్టర్ వ్యవస్థ బలోపేతమే లక్ష్యం**

ఈ మహానాడును క్లస్టర్ వ్యవస్థను క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడానికి ఒక మంచి అవకాశంగా ఉపయోగించుకోవాలని లోకేశ్ అన్నారు. "క్లస్టర్ ఇంఛార్జ్‌లకు ఎక్కువ బాధ్యత ఇవ్వాలన్నది పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఆదేశం. ఈ వ్యవస్థ ద్వారానే మనం ముందుకు వెళ్లాలి" అని ఆయన పేర్కొన్నారు. క్లస్టర్ పరిధిలోని కుటుంబ సాధికార సారథి (కేఎస్ఎస్) నుంచి బూత్ ఇంఛార్జ్‌లు, గ్రామ కమిటీలు, అనుబంధ విభాగాల సభ్యుల వరకు అందరినీ ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని ఆదేశించారు. హాజరును 'మై టీడీపీ' యాప్ ద్వారా నమోదు చేయనున్నట్లు తెలిపారు.

**స్థానిక ఎన్నికలకు సన్నద్ధం కావాలి**

ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్న తరుణంలో, త్వరలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాల్సిన అవసరం ఉందని లోకేశ్ గుర్తుచేశారు. ఇందుకు మహానాడును ఒక వేదికగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. పార్టీలో వ్యక్తులు శాశ్వతం కాదని, వ్యవస్థే శాశ్వతమని, ఆ వ్యవస్థను పటిష్ఠం చేసేందుకే క్లస్టర్ ఇంఛార్జ్‌లకు అవకాశం కల్పించామని అన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసే వారికి నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత ఇస్తున్నామని, వారి పనితీరును 'మై టీడీపీ' యాప్ ద్వారా గుర్తిస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంఛార్జ్‌లతో సమన్వయం చేసుకుంటూ, ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేసి మహానాడును చారిత్రాత్మక విజయంగా నిలపాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇంఛార్జ్‌లు, జోనల్ కోఆర్డినేటర్లు, పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# గుట్టలో రూ.99.55 కోట్లతో అభివృద్ధి పనులు

(మొదటి పేజీ తరువాయి)

వేద పాఠశాల పనులకు కంచి కామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతితో కలిసి ముఖ్యమంత్రి భూమి పూజ చేశారు. రూ.9.87 కోట్లతో కొండపై స్వామివారి నిత్యకల్యాణ మండపం నిర్మాణానికి, రూ.1.41 కోట్లతో వైకుంఠద్వారం నుంచి కొండపైకి వెళ్లే మెట్ల మార్గంలో పైకప్పు నిర్మాణానికి, రూ.1.35 కోట్లతో రథశాల వైపు మాడవీధుల మెట్ల నిర్మాణానికి, రూ.43.12 కోట్లతో డార్మెంటరీ హాల్, దీక్షాపరుల సదనం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రత్యేక వాహనంలో మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి యాదగిరి కొండపైకి చేరుకున్న సీఎం రేవంత్‌రెడ్డికి ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి స్వయంభులను దర్శనం చేసుకున్నారు. దేవస్థానం ఈవో భవాని ప్రసాద్, ధర్మకర్త నర్సింహమూర్తి సీఎంకు, మంత్రులకు స్వామి వారి జ్ఞాపికలు, ప్రసాదాలు అందజేశారు. అనంతరం 10.55 నిమిషాలకు హెలికాప్టర్‌లో సీఎం హైదరాబాద్‌కు వెళ్లారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎంపీలు వేం నరేందర్‌రెడ్డి, చామల కిరణ్ కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, మందుల సామేలు, వేముల వీరేశం, ఎమ్మెల్సీ నెలికంటి సత్యం, సీఎంఓ కార్యదర్శి శ్రీనివాసరాజు, దేవాదాయ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అక్షాంశ్‌యాదవ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి పాల్గొన్నారు.

# వడదెబ్బకు ఆరుగురు మృతి

**అమరావతి-సూర్య వాస్తవం**

తీవ్రమైన ఎండలు, వడగాల్పులతో శనివారం ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం ఒక్కరోజే 21 మంది మరణించిన సంగతి తెలిసిందే. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ముగ్గురు, విజయవాడ లో ముగ్గురు శనివారం మరణించారు. అంబే ద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం పోస్ట్ ఆఫీస్ వీధికి చెందిన ఎన్ సి ఆనంద్ (92) ఎండ వేడిమికి తాళలేక మరణించారు. కాకినాడ జిల్లా సామర్ల కోట పట్టణం బ్రౌన్ పేటకు చెందిన లోడ సత్తులు (50) ఎండ వేడిమికి తాళలేక శుక్రవారం అస్వస్థతకు గురయ్యారు. శనివారం తెల్లవారుజామున మరణించారు. కాకినాడ జిల్లా గండేపల్లికి చెందిన షేక్ దుర్గా సాహెబ్(51) ఎలక్ట్రికల్ పనిచేస్తున్న సమయంలో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. శుక్రవారం అర్ధరాత్రి ఇంటి లోనే మరణించారు. విజయవాడ బస్టాండ్‌లోని 41, 44 (అమరావతి, జగ్గయ్యపేట, ఖమ్మం) ప్లాట్ ఫారమ్‌పై ముగ్గురు వ్యక్తులు మరణించారు. వీరిలో ఒకరు ఖమ్మం జిల్లా వైరాకు చెందిన రవి (60)గా పోలీసులు గుర్తించారు. మిగతా ఇద్దరి వివరాలు సేకరిస్తున్నారు. ముగ్గురు మృతదేహాలను కృష్ణలంక స్వర్గపురి మార్చురీకి తరలిం చారు. వడదెబ్బకు గురై వీరు ముగ్గురూ మరణించి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు.

# కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులు

- విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం నారా లోకేష్ కృషి
- ఇంటింటికి వెళ్లి ప్రచారం చేసిన ఐఎంఎం మహబూబ్ బాషా





**అనంతపురం - సూర్య వాస్తవం :** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటోందని తెలిపారు ఐ ఎమ్ ఎమ్ మెహబూబ్ భాష. నారా లోకేష్ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులు తీర్చిదిద్దారని ఆంగ్ల మాధ్యమం, డిజిటల్ తరగతులు, సుశిక్షితులైన ఉపాధ్యాయులతో పాటు పౌష్టికాహారం అందుబాటులో ఉన్నాయన్నరు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం పటిష్టమైన మౌలిక వసతులు కల్పిస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, రాత పుస్తకాలు, యూనిఫాం, అదనపు విద్యా కిట్లను ఉచితంగా పంపిణీ చేస్తారన్నారు. విద్యార్థుల ఆరోగ్య సంరక్షణ కోసం మధ్యాహ్న భోజనంతో పాటు, ఉదయం పూట పౌష్టికమైన రాగి జావ లేదా అల్పాహారం అందిస్తున్నారని అయన తెలిపారు.

# పోలీసు నిఘా నీడలో అనంత లాడ్జిలు..!

- ఎస్ఐ శరత్ చంద్ర ఆధ్వర్యంలో లాడ్జిల్లో ఆకస్మిక తనిఖీలు





**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం :** అనంతపురం పట్టణంలోని ముదవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని లాడ్జిల్లో శనివారం నాడు రాత్రి త్రిటౌన్ ఎస్.ఐ శరత్ చంద్ర, కానిస్టేబుల్ రాజశేఖర్ తదితర పోలీసులు ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. హోటల్‌కు అన్నిరకాల అనుమతులు ఉన్నాయా?...అనే అంశాలపై ప్రధానంగా దృష్టిసారించారు. రికార్డులను పరిశీలించి, నిర్వహకులకు పలు సూచనలు ఇచ్చారు. అనుమానాస్పద వ్యక్తులకు గదులు ఇచ్చేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరి వివరాలను సేకరించి నేరాల నియంత్రణకు సహకరించాలని సూచించారు.

# టీటీడీకి రూ.30 లక్షలు విరాళం



**తిరుమల- సూర్య వాస్తవం :** టీటీడీ శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు శనివారం రూ.30 లక్షలు విరాళంగా అందింది. తిరుపతికి చెందిన శ్రీమతి కోరా సౌమ్య రూ.10,00,116, శ్రీ బిరుదాల సతీష్ కుమార్ రెడ్డి రూ.10,00,116, శ్రీ పూరాబ్ సాయి రూ.10 లక్షలు ట్రస్టుకు అందజేశారు. ఈ మేరకు దాతలు తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో క్యాంపు కార్యాలయంలో అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీ, చెక్కులను అందజేశారు

# బురద దారి..... పడతారు జారీ...!

- జల్లిపల్లి డ్యామ్ రోడ్డు బురదమయం
- బిక్కుబిక్కుమంటూ గ్రామస్తులు
- భయం భయంగా వెళుతున్న గర్భిణులు, బాలింతలు
- నిద్రమత్తులో అధికారులు ప్రజాప్రతినిధులు, అధికారులకు మొరపెట్టుకున్నా ఫలితం శూన్యం

**కూడేరు - సూర్య వాస్తవం :** కూడేరు మండలం జల్లిపల్లి నుంచి పి ఏ బి ఆర్ డ్యామ్ గ్రామాలకు వెళ్లే రహదారి అధ్వానంగా ఉంది. ఇటీవల కురిసిన వర్షాలకు బురదమయంగా తయారైంది. దీంతో ఈ మార్గం గుండా రాకపోకలకు సాగించడానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కనీసం ద్విచక్ర వాహనాలు కూడా రాకపోకలు సాగించే అవకాశం లేకుండా ఉందని వాహనచోదకులు వాపోతున్నారు. ఈ ప్రధాన రహదారి తీవ్రంగా దెబ్బతిని, చెరువులను తలపిస్తోంది. కానకల్ గ్రామానికి సైతం అనుసంధానంగా ఉండే ఈ ముఖ్యమైన రోడ్డు ప్రస్తుతం పూర్తిగా బురదమయంగా మారి, వాహనదారులకు, స్థానిక ప్రజలకు నరకాన్ని చూపిస్తోంది. రోడ్డుపై పెద్ద ఎత్తున గుంతలు పడటంతో వర్షపు నీరు, డ్రైనేజీ నీరు చేరి నిలిచిపోతోంది. బురదతో కనీసం నడవడానికి కూడా వీల్లేని పరిస్థితి నెలకొంది. ప్రమాదకరంగా మారిన ప్రయాణం ఈ దారి గుండా వెళ్లే ట్రాక్టర్లు, కార్లు, ద్విచక్ర వాహనాలు బురదలో ఇరుక్కుపోతున్నాయి. వాహనాల టైర్ల గుర్తులు లోతుగా పడి, బైక్‌లపై వెళ్లే వారు జారిపడి గాయాలపాలవుతున్నారు. పట్టించుకోని ప్రజాప్రతినిధులు, నిత్యం డ్యామ్ చూడడానికి వెళ్లే యాత్రికులు, స్థానిక ప్రజలు వందలాది మంది ప్రయాణించే ఈ రహదారి ఇంత అధ్వానంగా తయారైనా, సంబంధిత అధికారులు గానీ, స్థానిక నాయకులు గానీ కనీసం తాత్కాలిక మరమ్మతులు కూడా చేపట్టకపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, జల్లిపల్లి - పీఏబీఆర్ డ్యామ్ ప్రధాన రహదారికి తక్షణమే శాశ్వత బీటీ రోడ్డు లేదా సీసీ రోడ్డు నిర్మించి, తమ ప్రయాణ కష్టాలను తీర్చాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.



# జనాభా నిష్పత్తి ప్రకారమే బీసీ రిజర్వేషన్ కల్పించాలి

- కలెక్టర్‌కి వినతి పత్రం అందించిన బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు వై.నాగేశ్వరరావు యాదవ్, బీసీ సంఘాల నాయకులు




**కర్నూల్ - సూర్య వాస్తవం :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమరావతి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన డెడికేటెడ్ కమిషన్, రాజీవ్ రంజాన్ మిత్రా ( విరమణ ) కి కర్నూల్ జిల్లా కర్నూల్లో జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు వై.నాగేశ్వరావు యాదవ్ జాతీయ బిసి సంక్షేమ సంఘం లీడర్స్‌తో కలిసి జనగణనలో సమగ్రంగా కులగణన జరపాలని , బీసీ రిజర్వేషన్ ఘా,దీ,జ,ణ లుగా వర్గీకరణ, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు తదితర అంశాలపై వై నాగేశ్వరావు సమర్పించు విజ్ఞాపన పత్రము సమర్పించారు. గతంలో కాకా కాలేల్కర్, మురళీధరరావు, బి.పి.మండల్ కమీషన్లు, వెనుకబడిన తరగతుల కు చెందిన ప్రజల స్థితిగతులను అధ్యయనం చేసి, సామాజిక-రాజకీయ-ఆర్థిక రంగాలలో వారి సంక్షేమం-అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై ప్రభుత్వాలకు నివేదికలు సమర్పించిన విషయం మనకు తెలుసు. ముందుగా జాతీయ వివిధ రాష్ట్రాల స్థాయిలలో వెనుకబడిన తరగతులకు చెందిన ఓబీసీలు జనాభా పరంగా మొత్తంగానూ, వివిధ ఓబీసీ కులాల పరంగా, గ్రామస్థాయి నుండి దేశ స్థాయి వరకు ఎంతమంది ఉన్నారనేది జనగణనలో సమగ్రంగా కులగణన చేసిన నాడే తెలుస్తుంది. ఓబీసీల అధ్యయనానికై గతంలో నియమించిన కమిషన్లన్నీ వివిధ రాష్ట్రాల స్థాయిలలో గాని దేశ స్థాయిలో గాని ఓబీసీల జనాభా 52 శాతం గా ఉందని తెలియజేయడం జరిగింది. 1881 నుండి 1931 వరకు బ్రిటిష్ ఇండియా ప్రభుత్వం జనగణనతో పాటు సమగ్రంగా కుల గణన జరిపింది. కానీ 1931 తరువాత నేటి వరకు సమగ్రంగా కుల గణన జరగలేదు. బీసీల వాస్తవిక జనాభా మొత్తం గణన తెలియకుండా ఎంతెంతని వారి సంక్షేమం-అభివృద్ధి కోసం ఆర్థికపర రాయితీలు- రిజర్వేషన్లు ప్రభుత్వాలు, కేటాయించ గలుగుతాయి? మొత్తం ఓబీసీలకు గాని-ఆయా ఓబీసీ కులాలకు విడివిడిగా గాని వారి ఖచ్చిత జనా భా తెలియకపోతే విద్య-ఉద్యోగాలు-స్థానిక సంస్థలు, భవిష్యత్తులో చట్టసభలలో ఎవరెవరికని ఎంతెంతని రిజర్వేషన్లు కేటాయించగలుగుతారనేది అర్థంకాని విషయం

73,74 రాజ్యాంగ సవరణల ద్వారా పంచాయితీలు- మునిసిపాలిటీలకు స్థానిక సంస్థలలో వెనుకబడిన తరగతులైన ఓబీసీలకు 243(ణ)(6), 243(౯)(6) రాజ్యాంగ ప్రకరణల ద్వారా రిజర్వేషన్లు కల్పించబడ్డాయి. కానీ ఆ ప్రకరణలలో ఎస్సీ ఎస్టీల వలెనే జనాభా దామాషా మేరకు రిజర్వేషన్లు ఓబీసీలకు కూడా ఇవ్వాలని స్పష్టత లేకపోవడం కారణంతో రకరకాల శాతాలతో స్థానిక సంస్థలలో ఓబీసీలకు వివిధ రాష్ట్రాలు వివిధ రకాల శాతాలతో అమలు జరుపుతూ వస్తున్నాయి. అనాదిగా ఓబీసీలు కూడా ఎస్సీ ఎస్టీల వలనే భారతీయ మనువాద సమాజంలో ఇంకనూ కూడా అణచివేత-పీడన-దోపిడీలకు గురవుతూనే, అన్ని రంగాలలో అన్ని విధాల వెనుకకు నెట్టబడి ఉన్నారనేది నిర్వివాదాంశం. ఇంకను ఓబీసీలు యాచక,సంచార, అర్ధ సంచార తెగలు గాను, రజక, నాయి బ్రాహ్మణ వంటి సేవావృత్తులు కొన్ని జాతులు నిర్వహిస్తుండగా, కుమ్మరి,కమ్మరి, గీత,నేత వంటి సామాజిక వృత్తులు నిర్వహించే నిమ్న కులాలవారుగా ఇప్పటికీ సామాజిక సేవలు అందిస్తూ వస్తున్నారు. అనాదిగా ఓబిసి జాతులన్నీ దేశంలో శ్రామిక వర్గంగా- ఉత్పత్తి కులాలుగా ఉంటూ దేశాభివృద్ధికి దోహదపడుతూ వస్తున్నాయి. కానీ తాము మాత్రం అనాదిగా అన్నింట వివక్షతులను ఎదుర్కొంటూ, భూమి విద్య వైద్యం ఉద్యోగ ఉపాధి అవకాశాలకు అన్ని రకాల సంపదలకు పదవులు హోదాలు కనీస గౌరవానికి కూడా నోచుకోకుండా అన్నింటికీ దూరం కాబడి వెనుకబడిన జాతులుగా మిగిలిపోయాము. ఇప్పుడు దేశ జనాభాలో సగానికి పైగా ఉన్నప్పటికీ ఓబీసీలకు విద్యా- ఉద్యోగాలలో కేంద్ర ప్రభుత్వం 27 శాతం- రాష్ట్ర ప్రభుత్వం 25 శాతం రిజర్వేషన్లు ఏ బి సి డి వర్గీకరణతో అమలు జరుపుతున్నాయి. స్థానిక సంస్థల రిజర్వేషన్ లలో కూడా ఏబిసిడి వర్గీకరణ చేసి బాగా వెనుకబడిన తరగతులైన ఎంబీసీలకు సామాజిక న్యాయమందించగోరుచున్నాము. రాష్ట్రంలో గత ప్రభుత్వాలు స్థానిక సంస్థల ఎన్నికలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు జరిపినవి. గత వైసిపి ప్రభుత్వ హయాంలో హైకోర్టు ఎస్సీ ఎస్టీ బీసీ లకు చెందిన మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించాయనే సుప్రీంకోర్టు ఆర్డర్ నెపం చూపి,గత 34 శాతం రిజర్వేషన్లు కూడా బీసీలకు దక్కకుండా అన్యాయం చేసి 24 శాతంతోనే ఎన్నికలు జరిగిన విషయం మనకు తెలుసు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు ఇస్తామని ఎన్నికల వాగ్దానం చేసి కూడా, సుప్రీం కోర్టు విధించిన 50 శాతం పరిమితిని మొత్తం రిజర్వేషన్లు మించాయనే కారణంగా అతి తక్కువ 22 శాతంతోనే ఎన్నికలు జరిపించడం తెలిసిందే. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీల రిజర్వేషన్లు పెంచబడాలంటే సుప్రీంకోర్టు మూడు మార్గదర్శకాలను ట్రిపుల్ టెస్ట్ ఆర్డర్ పేరిట సంతృప్తికరంగా అమలు జరపాల్సిఉన్నది. ఆ మార్గదర్శకాల మేరకు ముందుగా బీసీల జీవనస్థితి గతుల అధ్యయనంతో పాటు ఈసారి జన గణనతో పాటు సమగ్ర కులగణన జరిపి,బీసీ కులాల ఖచ్చిత మైన జనాభా లెక్కల ఎంపిరికల్ డేటాను సేకరిం చాల్సి ఉన్నది. అందుకు (1). డెడికేటెడ్ కమిషన్ నియామకం జరపాలి.(2). ఆ కమిషన్ చేత జనగణన తో పాటు సమగ్రంగా కులగణన జరిపి బీసీల ఖచ్చితమైన ఎంపిరికల్ డేటాను సేకరింప జేయాలి.(3) ఆపై మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించకుండా బీసీల రిజర్వేషన్లు పెంచబడాలంటూ సుప్రీంకోర్టు తెలియజేసింది. ఎలాగూ ఎస్సీ ఎస్టీలకు వారి జనాభా దామాషా మేరకు రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్లు పెంచాల్సి ఉన్నది. అంటే గతంలో ఉన్న ఎస్సీ ఎస్టీల జనాభా దామాషా మేరకు ఉన్న 22 శాతం మొత్తం రిజర్వేషన్లు ఈనాటికి వారి పెరిగిన జనాభా దామాషా మేరకు ఆయా రాష్ట్రాలలో 28 నుండి 32 వరకు ఆ రెండు వర్గాల మొత్తం రిజర్వేషన్లు పెరిగి ఉన్నాయి. ఒకవైపు ఇలా ఉండగా మరోవైపు సుప్రీంకోర్టు 50 శాతం పరిమితి విధింపు, బీసీల రిజర్వేషన్ల పెంపుకు ప్రధాన అవరోధంగా ఉన్నది. ఈ తరుణంలో 2024 ఎన్నికలలో రాష్ట్ర ఎన్డీఏ కూటమి ఇచ్చిన వాగ్దానాల మేరకు స్థానిక సంస్థలకు 34 శాతం, చట్టసభలకు 33 శాతం రిజర్వేషన్లు బీసీలకు అమలు జరపడం అసాధ్యం. అనాదిగా మోసపోతూ సామాజిక అన్యాయాలకు-ఆర్థిక దోపిడీకి గురవుతూ వస్తున్న బీసీలు ఇంకెంతకాలం ఇలా రాజకీయంగా బలి పశువులం కావాలో తమరే తెలియజేయాలి. అందుకే ముందుగా సుప్రీం 50 శాతం పరిమితి ఎత్తేయబడేలా పార్లమెంటు చే రాజ్యాంగ సవరణ చేపించి, బీసీ రిజర్వేషన్లను రాష్ట్రంలోని బీసీల జనాభా దామాషా మేరకు ఎంతైనా పెంచుకునేలా, అలా రాష్ట్ర ప్రభుత్వం పెంచుకున్న చట్టబద్ధ రిజర్వేషన్లకు రాజ్యాంగ- న్యాయపరచిక్కులు అడ్డు రాకుండా రాజ్యాంగం షెడ్యూల్-9 లో పెట్టించేలా తమరు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు నేతృత్వంలోని డబల్ ఇంజన్ సర్కారు దృష్టికి మా విజ్ఞాపనను తీసుకెళ్లి సహకరించ గలరు. కాబట్టి ఇది రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పున రావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర జిల్లా జాతీయ నాయకులు అనేకమంది పాల్గొన్నారు.



# స్వచ్ఛ పులివెందుల కోసం ముందడుగు..

**- పరిశుభ్రమైన పట్టణం ప్రతి ఒక్కరి బాధ్యత**

**- "ఆపరేషన్ క్లీన్ స్వీప్"కు శ్రీకారం చుట్టిన బీటెక్ రవి**



**పులివెందుల - సూర్య వాస్తవం :** పులివెందుల మున్సిపాలిటీలో నిర్వహించిన "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమాన్ని బీటెక్ రవి ఘనంగా ప్రారంభించారు. పులివెందుల మున్సిపాలిటీని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో ఆయన స్వయంగా పారిశుధ్య కార్మికులతో కలిసి రోడ్లపై చెత్తను తొలగిస్తూ స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్నారు. చేతిలో చీపురుతో ప్రజలకు ఆదర్శంగా నిలుస్తూ, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ "పరిశుభ్రమైన పట్టణం ప్రతి ఒక్కరి బాధ్యత. ప్రజలు తమ ఇళ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచడంతో పాటు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా మున్సిపల్ సిబ్బందికి సహకరించాలి" అని అన్నారు. పర్యావరణ పరిరక్షణ, ప్రజారోగ్యం కోసం ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజాప్రతినిధులు, పారిశుధ్య కార్మికులు, యువత మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమం ద్వారా ప్రజల్లో స్వచ్ఛతపై మరింత చైతన్యం తీసుకురావాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు డ్వాక్రా మహిళలు ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మురికి నీరుతో దుర్వాసన వెదజల్లుతున్న జల్లిపల్లి

**-పి.ఎ.బి.ఆర్ డ్యామ్ ప్రధాన రహదారి పట్టించుకోని అధికారులు!**

**కూడేరు - సూర్య వాస్తవం:** జల్లిపల్లి గ్రామం నుండి పి.ఎ.బి.ఆర్ డ్యామ్‌కు వెళ్లే ప్రధాన రహదారి తీవ్రంగా దెబ్బతిని, చెరువులను తలపిస్తోంది. కానకల్ గ్రామానికి సైతం అనుసంధానంగా ఉండే ఈ ముఖ్యమైన రోడ్డు ప్రస్తుతం పూర్తిగా బురదమయంగా మారి, వాహనదారులకు, స్థానిక ప్రజలకు నరకాన్ని చూపిస్తోంది. రోడ్డుపై పెద్ద ఎత్తున గుంతలు పడటంతో వర్షపు నీరు, డ్రైనేజీ నీరు చేరి నిలిచిపోతోంది. బురదతో కనీసం నడవడానికి కూడా వీల్లేని పరిస్థితి నెలకొంది. ప్రమాదకరంగా మారిన ప్రయాణం ఈ దారి గుండా వెళ్లే ట్రాక్టర్లు, కార్లు, ద్విచక్ర వాహనాలు బురదలో ఇరుక్కుపోతున్నాయి. వాహనాల టైర్ల గుర్తులు లోతుగా పడి, బైక్‌లపై వెళ్లే వారు జారిపడి గాయాలపాలవుతున్నారు. పట్టించుకోని ప్రజాప్రతినిధులు, నిత్యం డ్యామ్ చూడడానికి వెళ్లే యాత్రికులు, స్థానిక ప్రజలు వందలాది మంది ప్రయాణించే ఈ రహదారి ఇంత అధ్వానంగా తయారైనా, సంబంధిత అధికారులు గానీ, స్థానిక నాయ కులు గానీ కనీసం తాత్కాలిక మరమ్మతులు కూడా చేపట్టకపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, జల్లిపల్లి - పీఏబీఆర్ డ్యామ్ ప్రధాన రహదారికి తక్షణమే శాశ్వత బీటీ రోడ్డు లేదా సీసీ రోడ్డు నిర్మించి, తమ ప్రయాణ కష్టాలను తీర్చాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు గడువు పొడిగింపు



**ఉరవకొండ - సూర్య వాస్తవం :** వ్యవసాయ పరికరాలపై రాయితీ (సబ్సిడీ) కోసం దరఖాస్తు చేసుకునే రైతులకు ఒక మంచి అవకాశం లభించింది. ఈ నెల 26వ తేదీ వరకు దరఖాస్తు గడువు పొడిగించారు. అని ఉరవకొండ వ్యవసాయ సహాయ సంచాలకులు ఎస్. సత్యనారాయణ. ప్రభుత్వం రాయితీపై అందిస్తున్న వివిధ రకాల యంత్రాలు ట్రాక్టర్ పనిముట్లు విత్తనం నాటే, తవ్వే యంత్రాలు, స్ప్రేయర్లు, స్వీయ చోదక ఇంప్లిమెంట్స్, 40 ఎచ్‌పి సామర్థ్యం గల మినీ ట్రాక్టర్లు, పవర్ టిల్లర్లు, హార్వెస్టింగ్, నూర్పిడి యంత్రాలు పంట తర్వాత నిర్వహణకు సంబంధించిన ఎండు గడ్డి, మేత సామాగ్రి.వజ్రకరూరు 48.49 లక్షలు, ఉరవకొండ 42.40 లక్షలు, గుంతకల్లు 35.88 లక్షలు, విడపనకల్లు 32.03 లక్షలు నిధులు కేటాయించడం జరిగిందని వివరించారు.

**పనిముట్లు వర్గాలుగా**

జనరల్ కేటగిరి: 570 పనిముట్లు, ఎస్సీ కేటగిరి: 50 పనిముట్లు, ఎస్టీ కేటగిరి: 30 పనిముట్లు

**రాయితీ వివరాలు:**

50శాతం రాయితీ: ఎస్సీ, ఎస్టీ, చిన్న, సన్నకారు,మహిళా రైతులకు యూనిట్ ధరలో సగం ధరకే పరికరాలు లభిస్తాయి.40శాతం రాయితీ: ఇతర (జనరల్) రైతులకు లభిస్తుంది. అర్హులైన రైతులు ఈ పొడిగించిన గడువును (26వ తేదీ లోపు) ఉపయోగించుకుని, తమ పరిధిలోని రైతు భరోసా కేంద్రాల్లో లేదా వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి దరఖాస్తు చేసుకోవచ్చు.

# భక్తిశ్రద్ధలతో అంజన్నకు విశేష పూజలు



**సింహాద్రిపురం - సూర్య వాస్తవం :** సింహాద్రిపురం గ్రామంలో అతి పురాతనమైన ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారాన్ని పుర స్కరించుకుని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆచార్య ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వేకువజామునే స్వామివారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన అష్టోత్తర శతనామావళి ఆకు పూజ తదితర పూజ కైకర్యాల అనంతరం స్వామివారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రధాన అర్చకులు నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి శనివారం ,మంగళవారం భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని విశేష పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించి పూజలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ 12 ఏళ్ల పాలనా కాలం ఒక చీకటి కాలం, శని కాలం

**- కాక్రోచ్ జనతా పార్టీ ఫాలోయర్ల సంఖ్య ఇందుకు నిదర్శనం**

**- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి**



**వేంపల్లె - సూర్య వాస్తవం :** నరేంద్ర మోడీ ప్రధానమంత్రి పదవి పగ్గాలు చేబట్టి మే 26వ తేదీకి 12 సంవత్సరాలు పూర్తి అవుతుందని, ఈ 12 సంవత్సరాల మోడీ పాలనా కాలం భారతదేశ చరిత్రలో ఒక చీకటి యుగమని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ధ్వజమెత్తారు. శనివారం వేంపల్లిలో తులసి రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ 12 సంవత్సరాలలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అన్ని రంగాలలో వైఫల్యం చెందిందని అన్నారు. భారతదేశం ప్రధానంగా వ్యవసాయ ప్రధాన దేశమని, ఇటువంటి దేశంలో మోడీ పాలనలో వ్యవసాయ రంగం పూర్తిగా కుదేలైందని, రైతులు పండించిన ఏ పంటకు గిట్టుబాటు ధర లభించడం లేదని, వ్యవసాయం గిట్టుబాటుగాక రైతులు ఆత్మ హత్యలు చేసుకుంటున్నారని అన్నారు. దేశంలో నిరుద్యోగం విలయతాండవం చేస్తోందని, ఉద్యోగాలు, ఉపాధి లేక నిరుద్యోగులు నిరాశ నిస్పృహలకు లోనవుతున్నారన్నారు. నిత్యావసర సరుకులు ధరలు, పెట్రోలు డీజీలు, వంట గ్యాస్,ఎరువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని సామాన్యులకు అందుబాటులో లేవని అన్నారు. సిబిఐ, ఈడి, ఐటి, ఎలక్షన్ కమిషన్,తదితర రాజ్యాంగ వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయని దుర్వినియోగం అయ్యాయని అన్నారు.మోడీ ప్రభుత్వం లీకుల ప్రభుత్వంగా, రద్దుల ప్రభుత్వంగా తయారైంది. మోడీ పాలనలో దాదాపు 89 సార్లు పరీక్ష పత్రాలు లీకయ్యాయని, దాదాపు 40 సార్లు పరీక్షలు రద్దు అయ్యాయని పేర్కొన్నారు.నీట్ లాంటి ప్రతిష్టాత్మక పరీక్షల పత్రాలు కూడా లీక్ కావడం,పరీక్ష రద్దు కావడం శోచనీయం. మోడీ పాలనా కాలంలో డాలర్ తో పోలిస్తే పోలిస్తే రూపాయి విలువ పాతాళానికి పడిపోయింది. దేశం అప్పుల భారత్ అయింది. 1947 నుంచి 2014 వరకు 67 సంవత్సరాల లో భారత ప్రభుత్వం 45 లక్షల కోట్లు రూపాయలు అప్పు చేయగా కేవలం 12 సంవత్సరాలలో మోడీ ప్రభుత్వం అదనంగా 155 లక్షల కోట్ల రూపాయలు అప్పు చేసిందన్నారు. ప్రపంచ దేశాలలో భారతదేశం తలసరి ఆదాయంలో 142 వ స్థానంలో, ఆకలి సూచికలో 101 వ స్థానంలో, మానవాభివృద్ధి సూచికలో 130 వ స్థానంలో, సంతోష సూచికలో 144 స్థానంలో ఉండడం అత్యంత గర్హనీయం. మోడీ 12 ఏళ్ల పాలనలో దేశ రాజధాని ఢిల్లీ నగరం కాలుష్యం కారణంగా జీవించడానికి యోగ్యము కాని స్థాయికి చేరుకోవడం దురదృష్టకరమన్నారు. ప్రభుత్వం మీద అసంతృప్తి,అసమ్మతి తెలియజేసేటందుకు ఏర్పాటు అయిన సోషల్ మీడియా కాక్రోచ్ జనతా పార్టీకి కేవలం ఐదు రోజుల్లో ఒక కోటి నలభై లక్షల మంది ఫాలోయర్లు వచ్చారు. మోడీ ప్రభుత్వం పై ఏ స్థాయిలో ప్రజల్లో వ్యతిరేకత, అసంతృప్తి ఉందో దీన్ని బట్టి తెలుస్తోంది. ఇప్పటికైనా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం గుణపాఠాలు నేర్చుకొని రాబోవు మూడు సంవత్సరాలలోనైనా సుపరిపాలన అందించాలని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు. లేకుంటే 2029 లోక్సభ సార్వత్రిక ఎన్నికల్లో మోడీ ప్రభుత్వం ఘోరమైన ఓటమిని చవి చూడక తప్పదని తులసి రెడ్డి హెచ్చరించారు.

# ఆటో డ్రైవర్లకు- వాహన చొదకులకు రోడ్ భద్రతపై అవగాహన

**- ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జి.ప్రసాదరావు**



**పులివెందుల- సూర్య వాస్తవం :** కడపజిల్లా యస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాలు మేరకు, పులివెందుల డి.యస్.పి మురళి ఉత్తర్వులు మేరకు, శనివారం ట్రాఫిక్ సి.ఐ. జి ప్రసాదరావు ఆటో డ్రైవర్లకు, వాహన చొదకులకు, వాహన యజమానులకు రోడ్ భద్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ సందర్భముగా ట్రాఫిక్ సి.ఐ. జి ప్రసాదరావు మాట్లాడుతూ ఈ క్రింది ట్రాఫిక్ నియమాలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు. వాహన రికార్డులు ఆర్‌సి, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్ సర్టిఫికేట్, పొల్యూషన్ సర్టిఫికేట్ కలిగి ఉండాలి,మద్యం సేవించి వాహనాలు నడపరాదు, వాహనాలని అతివేగంతో నడపరాదు, పరిమితికి మించి ఆటోలలో అధిక లోడ్ ఎక్కించుకోరాదు, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదు, ద్విచక్ర వాహన దారులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలి,సీట్ బెల్ట్ ధరించి వాహనాలు నడపాలి,వాహనాలను రాంగ్ పార్కింగ్ చేయరాదు., మైనర్ డ్రైవింగ్ చేయరాదు, ఇన్సూరెన్స్ ప్రాముఖ్యత గురించి, రాంగ్ రూట్లో డ్రైవింగ్ చేయరాదు/ వన్ వేలోకి ప్రవేశించరాదు. ఆటో డ్రైవర్లు, ఆటోలోని ముందు సీట్లో ప్రయాణికులను కూర్చో బెట్టరాదని వారికి హెచ్చరించారు. ప్రతి వాహన చోదకుడు పై ట్రాఫిక్ నియమాలు ఖచ్చితంగా పాటించాలి లేని యెడల వారిపై చట్ట పరంగా చర్యలు తెసుకోబడతాయి అని తెలిపారు. ఈ సమావేశంలో ట్రాఫిక్ సిబ్బంది శ్రీనివాసులు, మహేష్, శివ శంకర్, మధుసూధన్ మరియు ఆటో డ్రైవర్లు, వాహన చోదకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ క్లిన్ స్వీప్ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.జబ్బార్ మియా

**గుత్తి - సూర్య వాస్తవం:** గుత్తి అంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రంలో ఉన్న 12 3 మున్సిపాలిటిలలో ఆపరేష న్ క్లిన్ స్వీప్ కార్యక్రమాలు ప్రారంమ య్యాయి.అందులో బాగంగా గుత్తి మున్సిపాలిటి యందు 15వ బ్లాకులో షెడ్యులు కార్యక్రమమైన ఎ ల్లో ట్రాన్స్ ఫార్మేషన్ లో భాగంగా ప ట్టణ ప్రజలు తిరుగు ప్రాంతాల యం దు ఎల్లో రెడ్ స్పాట్ ప్రాంతాల యం దు మరియు కూరగాయల మార్కె ట్ యందు చెత్తను మున్సిపల్ వాహనాలకు ఎత్తి వేయిం చడమైనది. మున్సిపల్ వర్కర్ల ద్వారా స్వీపింగ్ మరియు జే.సి.బి ల ద్వారా క్లిన్ చే యించే పనులు జరిగినవి.ఈ సంద ర్భంగా కమీషనర్ బి.జబ్బార్ మ యా వివరాలు వెల్లడిస్తూ పట్టణ యందు పూర్తి పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టుటలో భాగంగా ఈనె ల 23 నుండి జూన్ 19 వరకు యు ద్ధ ప్రాతిపదికన జరగనున్నాయని తెలుపుతూ ప్రింట్ మరియు సోషి యల్ మీఫైయా సిబ్బంది మున్సిపా లిటీ ద్వారా చేస్తున్న కార్యక్రమాలు ప్రజలకు ప్రభుత్వానికి చేరవేసి గుత్తి మున్సిపాలిటీ ప్రగతి రాష్ట్ర స్థాయి లో గుర్తింపు పొందేందుకు సహకరిం చాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్ర మంలో మున్సిపల్ కమీషనర్ బి. జబ్బార్ మియా,శానిటరీ ఇన్స్ పెక్టర్ మహబూబ్ భాషా, శానిటేషన్ సెక్రెటరీలు, మున్సిపల్ శానిటేషన్ వర్కర్లు, ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.




# ఘనంగా వైయస్ రాజారెడ్డి 28వ వర్ధంతి



**వేముల - సూర్య వాస్తవం:** వేముల స్థానిక వైఎస్సార్సీపీ ఆఫీసు ప్రాంగణంలో దివంగత వైయస్ రాజారెడ్డి 28వ వర్ధంతి ఘనంగా నిర్వహించి మండల కన్వీనర్ నాగేళ్ల సాంబశివారెడ్డి, జడ్పీటీసీకోకటం వెంకటబయపురెడ్డి, మాజీ పిసిబి డైరెక్టర్ మరక శివకృష్ణారెడ్డి, ఎంపీపీ చాల్ల వెంకటనారాయణ నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగేళ్ల సాంబశివారెడ్డి మాట్లాడుతూ పులివెందుల చరిత్రలో పెద్దాయనది ఒక ప్రత్యేకత తమ కుటుంబాన్ని నమ్ముకున్న వారికి అండగా నిలుస్తూ. కరువు లాంటి విపత్కర పరిస్థితుల్లోనూ ఆదుకున్న నాయకుడు దివంగత వైయస్ రాజారెడ్డి. అప్పట్లో రాష్ట్ర రాజకీయాల్లో దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి బిజీగా ఉన్న పులివెందులలో అంతా తానై నడిపించేవారు. వైయస్ రాజారెడ్డి 1925లో వెంకటరెడ్డి మంగమ్మ దంపతులకు జన్మించారు. ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ అందరిని ఏకతాటిపై నడిపించిన దివంగత వైయస్ రాజారెడ్డి కి పులివెందుల పెద్దాయనగా పేరు వచ్చింది.. అంతేకాకుండా పులివెందుల అభివృద్ధికి సంబంధించి గ్రామ సర్పంచ్‌గా ఎనలేని సేవలు అందించారు. క్రమశిక్షణ గల కార్యకర్తలను తీర్చిదిద్దడం లోను కుమారులు,కుమార్తెలు ఉన్న స్థానంలో నిలవడంలోను కుటుంబ పెద్దగా పెద్దాయన పాత్ర ఎనలేనిది ఉన్న స్థానంలో నిలవడంలోనూ కుటుంబ పెద్దగా పెద్దాయన పాత్ర ఎనలేనిది. అనంతరం జడ్పీటీసీ కోకటం వెంకట బయపురెడ్డి మాట్లాడుతూ దివంగత వైయస్ రాజారెడ్డి పులివెందుల పేదల ప్రజల అభివృద్ధికి కృషి చేస్తూనే పులివెందులలో పేద విద్యార్థుల కోసం డిగ్రీ కళాశాల పాల్ టెక్నికల్ కళాశాలలు నెలకొల్పారు. వైయస్ రాజారెడ్డి, వైఎస్సార్ లు చూపిన బాటలోనే వైఎస్ జగన్మోహన్ రెడ్డి,వైఎస్ అవినాష్ రెడ్డి,ఇతర కుటుంబ సభ్యులు నడుస్తున్నారని చెప్పవచ్చు. ఏది ఏమైనా పులివెందుల ప్రాంత ప్రజలు ఈనాటికి పెద్దాయనను మర్చి పోలేకపోతున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రామ చంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ నారు బోయిన రాధాకృష్ణయ్య, చందా మల్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచులు రాఘవరెడ్డి నాగప్ప, నాయకులు గండి నాగ భూష ణం, ఎద్దుల భాస్కర్ రెడ్డి, యర్రగొర్ల చలపతి, ఆంజనేయులు చలమారెడ్డి, రామసుబ్బారెడ్డి,చందా శివారెడ్డి, రాఘవరెడ్డి, రమేష్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి, మున్నీరు, సోషల్ మీడియా సాహిల్, పులివెందుల వైఎస్ఆర్సిపి దివ్యాంగుల అధ్యక్షుడు చాగలేటి భాస్కర్, పిబివి భాస్కర్ రెడ్డి, భాస్కర్, మండల పార్టీ ఉపాధ్యక్షులు నారు బోయిన గంగాధర్ యాదవ్, శివ శంకర్ రెడ్డి, కో ఆప్షన్ నెంబర్ మండి మాఫీ రా, మాజీ వైస్ సర్పంచ్ జెర్మియా, కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం



**పామిడి- సూర్య వాస్తవం:** స్థానిక పామిడి పట్టణంలో వడ్డే వీధిలో వెలసిన వెంకటేశ్వస్వామి ఆలయంలో అధిక జేష్ఠమాసం సందర్భంగా శనివారం వెంకటేశ్వరస్వామికి పద్మావతి దేవికి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు రాంప్రసాద్ అమృతవల్లి కుటుంబ సభ్యులు ఈ కళ్యాణ మహోత్సవాన్ని జరిపించారు. ప్రధాన అర్చకులు రామేశ్వరస్వామి జగదీష్ బృందం శాస్త్రోక్తంగా పుణ్యహా వాచనం, గణపతి పూజ జీలకర్ర బెల్లం ధాన్యాలు గణపతి పూజ జీలకర్ర బెల్లం. తలంబ్రాలు లాంటి తంతును వైభవంగా నిర్వహించారు.

# రైతులు ఆందోళన చెందొద్దు

- ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుంది
- ప్రకృతి వైపరీత్యంతో నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటాం
- రైతుల పక్షాన నిలబడి న్యాయం జరిగేలా చూస్తాం
- టీడీపీ ఇన్‌చార్జ్ బీటెక్ రవి





**లింగాల - సూర్య వాస్తవం:** లింగాల మండలంలోని మురారి చింతల, తాతిరెడ్డి పల్లె, కోమన్నుతల గ్రామాల్లో మొన్న రాత్రి కురిసిన భారీ వర్షాలు, ఈదురుగాలులకు దెబ్బతిన్న అరటి తోటలను పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి పరిశీలించారు. సంబంధిత వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులతో కలిసి గ్రామాల్లో పర్యటించిన ఆయన, నేలకొరిగిన అరటి చెట్లు, పూర్తిగా దెబ్బతిన్న తోటలను స్వయంగా పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్న బీటెక్ రవి, ప్రకృతి వైపరీత్యంతో తీవ్రంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. పంట నష్టంపై అధికారులు వెంటనే సమగ్ర నివేదిక సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించాలని సూచించిన ఆయన, నష్టపోయిన రైతులకు త్వరితగతిన పరిహారం అందేలా కృషి చేస్తామని చెప్పారు. అరటి తోటలు పూర్తిగా నేలమట్టం కావడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేయగా, వారికి ధైర్యం చెబుతూ ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో లింగాల మండల టీడీపీ ఇంచార్జ్ దేవిరెడ్డి సంజీవ రెడ్డి, లింగాల మండల టీడీపీ అధ్యక్షుడు విశ్వనాథ రెడ్డి, పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్ , పుష్పగిరి స్కూల్ కరస్పాండెంట్ ఓబుల్ రెడ్డి, సురేంద్ర రెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఎన్నికల బరిలో జనసేన అభ్యర్థులను నిలబెడుతాం

- పులివెందుల సమన్వయ కర్త డాక్టర్ హరీష్



**వేంపల్లె- సూర్య వాస్తవం :** రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో పులివెందుల నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో జనసేనా పార్టీకి చెందిన అభ్యర్థులను కూడ బరిలో నిలబెట్టుతామని పులివెందుల జనసేనా పార్టీ సమన్వయ కర్త డాక్టర్ హరీష్ పేర్కొన్నారు. శనివారం వేంపల్లెలో స్థానిక సంస్థల ఎన్నికలపై జనసేనా నేతలతో, కార్యకర్తలతో సమన్వయ కర్త డాక్టర్ హరీష్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి నేతలతో కలిసి జనసేనా కార్యకర్తలను కూడ నిలబెట్టేందుకు ముందస్తు ప్రణాళికలను సిద్దం చేస్తున్నట్లు తెలిపారు. అ దిశగా జనసేన పార్టీని కూడ పులివెందుల నియోజకవర్గం వ్యాప్తంగా బలోపేతం చేస్తున్నట్లు చెప్పారు. వార్డు, ఎంపిటిసిల ప్రకారం జనసేనాకు చెందిన వ్యక్తులను ఎంపిక చేయాలనే దానిపై కార్యకర్తలతో చర్చిస్తున్నట్లు తెలిపారు. పులివెందుల నియోజకవర్గంలోని చక్రాయపేట, వేముల, లింగాల, సింహాద్రిపురం, వేంపల్లె, తొండూరు, పులివెందుల మండలాల్లో బలమైన అభ్యర్థులను నిలబెట్టుతామని తెలిపారు. పార్టీ కోసం పని చేస్తున్న కార్యకర్తలకు ముందుగా ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. కూటమి భాగస్వామ్యంలో తమ పార్టీకి చెందిన జనసేన కార్యకర్తలకు ఎక్కువ సీట్లు వచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేనా పార్టీకి చెందిన అభ్యర్థులు కూడ ఎక్కువ స్థానాలలో గెలిచే అవకాశాలు ఉన్నట్లు వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గోసల ఆంజనేయులు, పెడపల్లి సుధీర్ రెడ్డి, పసుపులేటి శ్యామ్, దేవా, బాబావల్లి, ఇడుపులపాయి జయచంద్ర, హితేష్ , ఇమాం భాష, థామస్ పాల్గొన్నారు.

# వైసీపీ ఫేక్ ప్రచారాలపై మండిపడ్డ ఎమ్మెల్సీ



**పులివెందుల - సూర్య వాస్తవం :** టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్ (డీఎస్సీ), క్రీడాకారుల ఉద్యోగాల భర్తీ ప్రక్రియపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, వారి అనుకూల మీడియా 'సాక్షి' చేస్తున్న దుష్ప్రచారాన్ని పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ తమ ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా, రూపాయి అవినీతికి తావులేకుండా ఉద్యోగాల భర్తీ చేపడుతుంటే ఓర్వలేక జగన్ మోహన్ రెడ్డి బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. తాను దొంగయితే పరులను నమ్మడన్నట్లు ఉంది జగన్ దుస్థితి అని కులాలు,మతాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నాలు విఫలం కావడంతో ఇప్పుడు నిరుద్యోగ యువతను రెచ్చగొట్టేందుకు వైఎస్సార్‌సీపీ కుట్రలు చేస్తోందన్నారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలను ఇకపై సహించేది లేదని ఇదే ధోరణి కొనసాగితే సాక్షి మీడియాను రాష్ట్రం నుంచి బహిష్కరించే రోజులు దగ్గరలోనే ఉన్నాయి ఎమ్మెల్సీ

భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ఎలాంటి అవినీతి లేకుండా, కేవలం ప్రతిభ ఆధారంగానే దాదాపు 16 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులను అత్యంత తక్కువ సమయంలో భర్తీ చేయడం జరిగిందని స్పష్టం చేశారు.గత 7-8 నెలల క్రితమే పూర్తయిన ఈ ఉద్యోగాల భర్తీ ప్రక్రియపై, ఇప్పుడు పేపర్ లీకేజీ అంటూ సాక్షి మీడియాలో తప్పుడు, నిరాధారమైన కథనాలను ప్రసారం చేయడాన్ని ఆయన తప్పుపట్టారు.క్రీడాకారుల కోటా కింద భర్తీ చేసిన ఉద్యోగాల సర్టిఫికేట్లను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి అవి నిజమైనవని నిర్ధారించుకున్న తర్వాతే నియామకాలు చేపట్టారని ఇందులో ఎలాంటి అక్రమాలు జరగలేదని తెలిపారు. జగన్ మోహన్ రెడ్డి తన 5 ఏళ్ల పాలనలో ఒక్క ఉపాధ్యాయ పోస్టును కూడా భర్తీ చేయకుండా విద్యా వ్యవస్థను సర్వనాశనం చేశారని విమర్శించారు. అంత కాకుండా వారి హయాంలో జరిగిన గ్రూప్-1 పరీక్షల్లో జరిగిన అక్రమాలను కోర్టు సైతం తప్పుపట్టిందని,దీనివల్ల 168 మంది అభ్యర్థుల భవిష్యత్తు అంధకారంలో పడిందని గుర్తు చేశారు.?భవిష్యత్తులో విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టుల భర్తీతో పాటు మరిన్ని ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, నిరుద్యోగులు ఇలాంటి ఫేక్ వార్తలను నమ్మవద్దని ఆయన పిలుపునిచ్చారు.

## ప్లాస్టిక్ రహిత వేంపల్లె దిశగా అడుగులు

- స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ - బీటెక్ రవి



**వేంపల్లె - సూర్య వాస్తవం :** గుజరాత్ రాష్ట్రంలో అమలవుతున్న వినూత్న పారిశుధ్య విధానాన్ని ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటిసారిగా పులివెందుల నియోజకవర్గంలోని వేంపల్లె గ్రామ పంచాయతీలో ప్రయోగాత్మకంగా ప్రారంభించామని టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి తెలిపారు. ఆయన మాట్లాడుతూ పగటిపూట ట్రాఫిక్, జనాల రద్దీ వల్ల పారిశుధ్య పనులకు ఆటంకం కలగకుండా ఉండేందుకు రాత్రి 9:00 - 9:30 తర్వాత ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.చుట్టుపక్కల పంచాయతీల నుంచి సుమారు 150-200 మంది పారిశుధ్య కార్మికులను రప్పించి, వారికి కళ్యాణ మండపంలో భోజనాలు ఏర్పాటు చేశారు.స్థానిక నాయకులు, డీపీఓ,ఇతర అధికారుల పర్యవేక్షణలో కార్మికులకు వార్డుల వారీగా పనులు (టాస్క్) కేటాయించారు.వేంపల్లెలో ఎక్కడా చెత్త లేకుండా చేయడం, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించి ప్రజలకు రోగాలు రాకుండా చూడటమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. అలాగే జిల్లా కలెక్టర్ మద్దతుతో జరుగుతున్న ఈ ప్రయోగం, విజయవంతమైతే, భవిష్యత్తులో ఇతర గ్రామ పంచాయతీలు మరియు మున్సిపాలిటీలలో కూడా దీనిని అమలు చేస్తారు అని అన్నారు .పారిశుధ్య నిర్వహణకు ప్లాస్టిక్ వాడకం ప్రధాన ఆటంకంగా మారిందని, దీనిపై ప్రజల్లో పూర్తి స్థాయి అవగాహన రావాలని స్పష్టం చేశారు. లడఖ్ పర్యటనలో ప్లాస్టిక్ వాడకంపై అక్కడి ప్రజలు మరియు డ్రైవర్లు చూపిన కఠినమైన వైఖరిని, పర్యావరణ స్పృహను ఆయన ఉదాహరణగా వివరించారు.ప్లాస్టిక్ వ్యర్థాలను తినడంవల్ల అనేక ఆవులు ప్రాణాలు కోల్పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.భావితరాల భవిష్యత్తు కోసం, పర్యావరణ పరిరక్షణ కోసం ఇప్పటి నుంచే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుకునే అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు,మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# టెక్నికల్ అసిస్టెంట్ రాంభూపాల్‌ను వెంటనే విధుల నుండి తొలగించాలి

- ఎంపీడీవోకు వినతిపత్రం అందజేసిన బిజెపి యువమోర్చా డిమాండ్



**డోన్ - సూర్య వాస్తవం :** నంద్యాల జిల్లా బీజేపీ యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్ భాస్కర్ మాట్లాడుతూ, మండల పరిధిలో టెక్నికల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న రాంభూపాల్ ను విధుల నిర్వహణపై ప్రజలు, ఉపాధి హామీ కూలీలు, మేట్‌లు మరియు ఫీల్డ్ అసిస్టెంట్ల నుండి అనేక ఫిర్యాదులు అందుతున్న నేపథ్యంలో ఎంపీడీవో కి వినతిపత్రం అందజేసినట్లు విలేకరుల సమావేశంలో తెలిపారు. గ్రామాలలో ఉపాధి హామీ పనుల నిర్వహణలో అవకతవకలు జరుగుతున్నాయని, ఒక మేట్ పరిధిలోని పనులను మరో మేట్ పేరుపై నమోదు చేయడం, పనుల వివరాలలో గందరగోళం సృష్టించడం వల్ల గ్రామాల్లో వివాదాలు తలెత్తుతున్నాయని వినతిపత్రంలో పేర్కొన్నామని తెలిపారు. అలాగే మేట్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్లు మరియు ఇతర సిబ్బంది మధ్య అనవసర విభేదాలు, గొడవలు ఏర్పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల కారణంగా గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులు నిలిచిపోయే ప్రమాదం ఉందని, దాంతో పేద కూలీలు ఉపాధి అవకాశాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని వివరించారు. అదేవిధంగా విధుల నిర్వహణలో అవినీతి, అక్రమాలు జరిగాయనే ఆరోపణలపై కూడా సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని కోరినట్లు తెలిపారు. ఈ మధ్యకాలంలోనే ఆవలదొడ్డి గ్రామంలో కూడా ఇలా జరగడం వలన రెండు కులాల మధ్యన భారీ గొడవ జరగడం జరిగింది ఈ గొడవకు ముఖ్య కారణం టెక్నికల్ అసిస్టెంట్ రాంభూపాల్ నాయుడు కారణం అని ఈ సందర్భంగా ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గారికి సమర్పించిన వినతిపత్రంలో క్రింది అంశాలను ప్రస్తావించినట్లు చెప్పారు: టెక్నికల్ అసిస్టెంట్ రాంభూపాల్ విధుల నిర్వహణపై సమగ్ర విచారణ చేపట్టాలి. అవినీతి, అక్రమాల ఆరోపణలను నిష్పక్షపాతంగా పరిశీలించాలి. విచారణ పూర్తయ్యే వరకు అవసరమైతే విధుల నుండి తప్పించి విచారణ నిర్వహించాలి. ఆరోపణలు నిజమని తేలితే కఠిన శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి. ఉపాధి హామీ పనులు అంతరాయం లేకుండా కొనసాగేందుకు తక్షణ చర్యలు చేపట్టాలి.

ప్రజల ప్రయోజనాలు, ఉపాధి కూలీల హక్కులు మరియు ప్రభుత్వ నిధుల పరిరక్షణ దృష్ట్యా అధికారులు వెంటనే స్పందించి పారదర్శక విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని విజయ్ భాస్కర్ డిమాండ్ చేశారు.

## దేవరపల్లిలో జలధర -జలహారతి కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో



**పామిడి- సూర్య వాస్తవం :** పామిడి మండలంలోని దేవరపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం మండలప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో)కె.తేజోష్ణ ఆధ్వర్యంలో "జలధార- జలహారతి"పై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పరిసర ప్రాంతాలలో చెక్ డ్యాములు,కాలువలు,కుంటలు, చెరువులలో పూడిక తీత పనులు చేయుట మరియు స్ట్రక్చర్ వర్కులు ఉంటే గ్రామంలో దాతలు ముందుకొచ్చి కట్టిస్తే మంచిదని,తెలియజేసారు. ఈపనుల వల్ల గ్రామానికి ఎంతో ఉపయోగ పడతాయని, కూలీలకు పనులు ఏర్పడతాయని, ముఖ్యంగా పూడిగతీత వల్ల రైతుల పొలాలలో పారుదల సులువుగా ఉంటుందని, అలాగే భూగర్భ జలాలు ఇంకిపోకుండా బోర్లు బావులలో నీరు ఉత్పన్నమవుతాయని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఇరిగేషన్ ఎఇ.బాలరంగారెడ్డి, పంచాయతీ కార్యదర్శి మునీంద్ర, వీఆర్వో సునీతబాయ్,టెక్నికల్ అసిస్టెంట్ వెంకటేష్, ఫీల్డ్ అసిస్టెంట్ పెద్దన్న, టీడీపీ నాయకులు దేవదాసు, నాగేష్, లక్ష్మీనారాయణ, రైతులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ తైక్వాండో ఓపెన్ ఛాంపియన్ షిప్‌లో మాణిక్రింద నితీష్ సాయికి రజత పతకం

**పామిడి – సూర్య వాస్తవం :**




అనంతపురం జిల్లా పామిడి పట్టణానికి చెందిన మాని కింద సాయి నితిన్ మొదటిసారిగా రాయలసీమలోని ప్రొద్దుటూరులో గల ఇంటర్నేషనల్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఫస్ట్ నేషనల్ తైక్వాండో ఓపెన్ ఛాంపియన్షిప్ లో పామిడి పట్టణం నాలుగో వార్డుకు చెందిన ఓబులేసు కుమారుడు మానుకింద నితిష్ సాయి సబ్ జూనియర్ 32 కేజీ ల విభాగంలో రజత పతకం(సిల్వర్ మెడల్ )సాధించాడు.

## కల్లమడిలో బ్రెయిన్ స్ట్రోక్‌తో మరణించిన తెలుగుదేశం కార్యకర్త

### - సంతాపం తెలియజేసిన తెలుగుదేశం నాయకుడు ఓబిరెడ్డి



**శింగనమల– సూర్య వాస్తవం :** సింగనమల మండల పరిధిలోని కల్లుమడి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త గవ్వల శంకర అనే వ్యక్తి బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించాడు. ఇతనికి భార్య కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఇతను కూలి పనికి వెళ్లి కుటుంబాన్ని పోషించుకునేవాడు. అలాంటిది కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయామంటూ భార్య పిల్లలు కన్నీరు మున్నీరయ్యారు. ప్రభుత్వం శంకర కుటుంబాన్ని ఆదుకోవాలని బంధువులు కోరారు.

## ప్రజా దర్బార్ లో ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి



**పులివెందుల –సూర్య వాస్తవం :** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పనిచేస్తుందని ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉదయం 7 గంటలకు వారి స్వగృహం నందు “ప్రజా దర్బార్” నిర్వహించిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి. ప్రజల తన వద్దకు వచ్చిన ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ వారి వద్ద నుండి అర్జీలను సేకరించి కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించడం జరిగింది. మరి కొన్నింటిని సంబంధిత అధికారులకు సిఫారసు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ... రాష్ట్రంలో పేదల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. పేద ప్రజల ఇబ్బందులు అవసరాలు తొలగించేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమాల ద్వారా పరిష్కార మార్గం జరుగుతుందని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలన్నారు. ప్రజా సమస్య ఏదైనా తన దృష్టికి వస్తే పరిష్కార మార్గం తప్పనిసరిగా చూపించి న్యాయం చేస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలు ప్రారంభమైన తొలి రోజే విద్యామిత్ర కిట్లు పంపిణికి ఏర్పాట్లు



**ఉరవకొండ – సూర్య వాస్తవం :** జూన్ 12న ప్రభుత్వ పాఠశాలలు తిరిగి ప్రారంభం కానున్నాయి. కొత్త విద్యాసంవత్సరం మొదటి రోజే విద్యార్థులకు “డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర కిట్లను” పంపిణీ చేయనున్నారు. కిట్లలో ఉండే వస్తువులు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ యూనిఫాం దుస్తులు, బూట్లు, సాక్సులు, బెల్టులు, బ్యాగులు సహా మొత్తం తొమ్మిది రకాల వస్తువులను అందించనున్నారు. ఉరవకొండ మండలానికి సంబంధించి ఇప్పటికే 36 వేల పాఠ్యపుస్తకాలు (90 శాతం) స్టాక్ పాయింట్‌కు చేరుకున్నాయి. మిగిలిన 10 శాతం పుస్తకాలు కూడా త్వరలోనే రానున్నాయి. ఉరవకొండ మండలంలో మొత్తం 66 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. సకాలంలో విద్యాసామగ్రి అందుబాటులోకి రావడం పట్ల విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పారిశుద్ధ్య కార్మికులు, మహిళల సమస్యలు తెలుసుకున్న బీటెక్ రవి



**పులివెందుల –సూర్య వాస్తవం :** పులివెందుల మున్సిపాలిటీలో పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) పారిశుద్ధ్య కార్మికులు , స్థానిక మహిళలతో ఆత్మీయంగా సమావేశమై వారి సమ స్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులు ఎదు ర్కొంటున్న పని పరిస్థితులు, మౌలిక వసతులు, ఇతర ఇబ్బందులపై వారు తెలిపిన సమస్యలను శ్రద్ధగా విన్నారు. అలాగే స్థానిక మహిళలు ఎదుర్కొంటున్న తాగునీరు, పారిశుద్ధ్యం, ఉపాధి, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై కూడా చర్చించారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ప్రభుత్వం తరపున ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తామని బీటెక్ రవి భరోసా ఇచ్చారు. పారిశుద్ధ్య కార్మికులు సమాజానికి ఎంతో కీలకమైన సేవ అందిస్తున్నారు. వారి సంక్షేమం, మహిళల అభ్యున్నతి కోసం ప్రత్యేక దృష్టితో పని చేస్తాం” అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ మున్సిపల్ కార్మికులు డ్వాక్రా సంఘ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సీఐ వెంకటేశ్వర్లు మెరుపు దాడి

- క్రికెట్ బెట్టింగ్ ముఠా గుట్టురట్టు..!
- రూ. 2 లక్షల నగదు, ఇద్దరు నిందితులు అరెస్ట్



**అనంతపురం క్రైమ్ – సూర్య వాస్తవం :** ఐపీఎల్ సీజన్‌ను ఆసరాగా చేసుకుని సాగుతున్న క్రికెట్ బెట్టింగ్ ముఠా గుట్టును అనంతపురం ఒకటవ పట్టణ సీఐ జీ. వెంకటేశ్వర్లు మెరుపు దాడి చేసి నిందితులను పట్టుకున్నారు. జిల్లా ఎస్పీ పి. జగదీశ్ ఆదేశాల మేరకు జిల్లాలో అక్రమ క్రికెట్ బెట్టింగ్ రాయుళ్లపై పోలీసులు నిఘా తీవ్రం చేశారు. ఈ నేపథ్యంలో అనంతపురం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జి. వెంకటేశ్వర్లు, వారి సిబ్బంది శనివారం రాత్రి జరిపిన మెరుపు దాడిలో ఐపీఎల్/క్రికెట్ బెట్టింగ్ ఆడుతున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకున్నారు. శనివారం నాడు రాత్రి సుమారు 07:30 గంటల సమయంలో, అనంతపురం టౌన్ పరిధిలోని శారద నగర్, జే ఎన్ టి యు రోడ్‌లో గల మిల్క్ డైరీ ముందర కొందరు వ్యక్తులు రహస్యంగా క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. వన్ టౌన్ సిఐ జి. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది అక్కడకు చేరుకుని దాడి చేసి, బెట్టింగ్ ఆడుతున్న ఇద్దరు నిందితులను రెడ్ హ్యాండెడ్‌గా అరెస్ట్ చేశారు.

**అరెస్ట్ అయిన నిందితుల వివరాలు :**

నరవుల రామ మోహన్ (39), (చిన్మయి నగర్, రాప్తాడు మండలం; ప్రస్తుతం నివాసం: శారద నగర్ 2వ క్రాస్, అనంతపురం టౌన్)

షేక్ నూర్ మహమ్మద్ (36), (వైస్సార్ కాలనీ, కురుగుంట గ్రామం, అనంతపురం రూరల్) అరెస్ట్ చేసి రూ. 2,00,000/- (రెండు లక్షల రూపాయలు) 2 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు

**పోలీసుల హెచ్చరిక :**

నిందితులపై వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో చట్టపరమైన కేసులు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు. అనంతపురంలో ఎవరైనా ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ ద్వారా క్రికెట్ బెట్టింగ్స్ నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని, బెట్టింగుల వల్ల జీవితాలను నాశనం చేసుకోవద్దని ఈ సందర్భంగా ఒన్ టౌన్ సి.ఐ హెచ్చరించారు.

## అనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో

# ముస్లిం, బలిజ, బీసీలకు అధిక సీట్లు కేటాయించాలి



**అనంతపురం – సూర్య వాస్తవం :** 2026 సశీ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల్లో నిర్వహించబోతోంది ఈ ఎన్నికల్లో అనంతపురం నగరానికి సంబంధించి అత్యధిక జనాభా ఉన్న ముస్లింలకు బలిజలకు తర్వాత బీసీలకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ శనివారం డ్రైవర్స్ కాలనీలో ఇస్లామిక్ రీసెర్చ్ సెంటర్ లో జరిగిన సమావేశంలో ముస్లింలు బలిజలు బీసీలు పాల్గొని మాట్లాడుతూ..... గత కొన్ని దశాబ్దాలుగా అనంతపురం నగరంలో అధిక శాతం జనాభా కలిగినటువంటి బలిజ ముస్లిం ఎంపీ ఎమ్మెల్యే కోటాలో సమన్యాయం జరగకపోవడం బాధాకరమైన టువంటి విషయము ఈసారి జరగబోతున్నటువంటి సార్వత్రిక ఎన్నికలలో ఆ విధంగా కాకుండా జనాభా ప్రాతిపదికన అనంతపురం కార్పొరేషన్ ఎన్నికలలోఅధిక సీట్లు ముస్లిం. బలిజ బీసీలకు ప్రాధాన్యత నివ్వాలని డిమాండ్ చేయడం జరిగిందన్నరు. అంతేకాక అనంత పురం నగరంలో అధిక శాతం బలిజలు ఉన్నారు కాబట్టి వారికి ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలని కోరుతున్నామ అదేవిధంగా త్వరలో సప్తగిరి సర్కిల్ దాదాపు 5,000 మందితో బహిరంగ సభ ఏర్పాటు చేస్తామన్నరు. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడడం జరిగింది. కాబట్టి అన్ని రాజకీయ పార్టీలు కూడా ఈ విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ముస్లిం బలిజలకు బీసీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి ఈ కార్యక్రమంలోఐఎంఎం మహబూబ్ భాష. నవాబ్ జాకీర్ హుస్సేన్. బీసీ ఆదినారాయణ . మహిళా నాయకురాలు రాయల్ భాగ్యలక్ష్మి. ఖురానిక్ సెంటర్ వ్యవస్థాపకులుణతీ ఖాసీం సార్. షౌకత్ ఖాన్ శర్మ కాంగ్రెస్ రాయల్. రమేష్ ఓబులేష్ రాజా చిన్న ఓబులేసు నాసిర్ గోపాల్ బాంబే శామీర్ సమీవుల్లా రఫీ హుస్సేన్ సాబ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి ఆశయాలను బలోపేతం చేద్దాం


### - బీజేపీ సింగనమల నియోజకవర్గం ఎక్స్ కో-కన్వీనర్ కుందు శ్రీనివాస్ రెడ్డి



**శింగనమల– సూర్య వాస్తవం :** భారతీయ జనతా పార్టీ సింగనమల నియోజకవర్గం ఎక్స్ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో ఒక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బంగారం కొనవద్దు, డీజిల్ పెట్రోల్ పొదుపుగా వాడాలని విదేశాల నుండి దిగుమతి వస్తువులు పొదుపుగా వాడాలని చెప్పడం జరిగినది. వాటి గురించి విసిదీకరించి ప్రజలకు తెలియ జేయడం జరుగుతున్నది. మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రష్యా, ఉక్రెయిన్ మధ్య జరుగుతున్న యుద్ధం, ఇజ్రాయేల్ ,ఇరాన్ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధాల కారణంగా మనము విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న చాలా రకాల వస్తువులను పొదుపుగా వాడుకోవాలని మరి ముఖ్యంగా డీజిల్, పెట్రోల్ మనకు ఎక్కువగా అవసరం అవుతున్నది. కావున వీటిని ప్రతి ఒక్కరూ రైతులు, వ్యాపారులు, ప్రజలు రాజకీయ నాయకులు, ప్రభుత్వ అధికారులు వీరందరికీ కూడా మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మీ మీ వాహనాలు తగ్గించుకొని, ఇందనము పొదుపుగా వాడుకోవాలని, సూచించడం జరిగినది. అలాగే ఒక సంవత్సరం వరకు బంగారం కొనవద్దు అని చెప్పడం జరిగినది. ఇటువంటి పరిస్థితుల్లో ఎలక్ట్రికల్ వాహనాలు వాడడం వలన డీజిల్ ,పెట్రోల్ వాడకం తగ్గి, వాతావరణ కాలుష్యం కూడా తగ్గుతుంది. ఆరోగ్యమైన వాతావరణం ఏర్పడుతుంది, మన రూపాయి విలువ పతనం కాకుండా, పెరిగే అవకాశం ఉన్నది. కావున ప్రధాన మంత్రి చెప్పిన విషయాన్ని మనం ఒక్క నిమిషం ఆలోచన చేస్తే మన దేశ ఆర్థిక స్థిరత్వం మరియు పర్యావరణహితం, పొదుపుగా వాడినచో మనం మన భావితరాలకు సంపద సృష్టించిన వారం అవుతాము. కావున మన ప్రధానమంత్రి చెప్పిన విధంగా బంగారం, డీజిల్, పెట్రోల్ చాలా పొదుపుగా వాడుకొని మన భారతదేశాన్ని ముందుకు తీసుకు పోదామని భారతీయ జనతా పార్టీ నాయకులు దేశ ప్రజలను కోరడం జరుగుతున్నది అని కుందూ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రఘునాథ ఆచారి, శివ, మధుసూదన్ రెడ్డి, ఉత్తమ రెడ్డి, రామనాథ్ రెడ్డి, రామ్ రెడ్డి నరసింహారెడ్డి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆ సమయంలో చాలా సిగ్గుగా అనిపించింది: నాగార్జున



ఐదో తరగతి చదువుతున్నప్పుడు డ్రామాలో ఆడవేషం వేయించారన్న నాగార్జున అందరూ ఎగతాళి చేయడంతో సిగ్గనిపించిందని వెల్లడి సినిమాల్లో నటించమని తన అన్నయ్య సూచన చేశాడన్న నాగార్జున తాను ఐదో తరగతి చదువుతున్నప్పుడు ఒక డ్రామాలో ఆడవేషం వేయించారని, అప్పుడు అందరూ తనను చాలా ఎగతాళి చేశారని ప్రముఖ సినీ నటుడు నాగార్జున అన్నారు. ఆ సమయంలో తనకు చాలా సిగ్గుగా అనిపించిందని పేర్కొన్నారు. నాగార్జున సినిమా పరిశ్రమకు వచ్చి 40 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన తన సినీ ప్రయాణం గురించి చెప్పుకొచ్చారు. తాను నటుడిని అవుతాననే చెప్పే ఆనవాళ్లు తన బాల్యంలో ఏవీ లేవని అన్నారు.

తనకు మూడు సంవత్సరాలు ఉన్నప్పుడే హైదరాబాద్‌కు వచ్చేశామని తెలిపారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో చదివానని, కానీ స్టార్ హీరో నాగశ్వరరావు కొడుకును అనే ప్రత్యేక శ్రద్ధ ఏమీ ఉండేది కాదని అన్నారు. తాను సగటు విద్యార్థిని అని, చదువులో మొదటి ఇరవై స్థానాల్లో ఉండేవాడినని అన్నారు. ఆడవేషం వేసినప్పుడు తనను ఎగతాళి చేయడంతో తాను మళ్లీ డ్రామాల జోలికి వెళ్లలేదని పేర్కొన్నారు.

సుడిగుండాలు చిత్రంలో 30 సెకన్లు మాత్రమే కనిపించే చిన్న పాత్ర వేశానని, తాను మేకప్ వేసుకోవడం అదే మొదటిసారి అన్నారు. చదువు పూర్తయ్యాక ఏడాదిన్నర పాటు అమెరికాలో ఉన్నానని అన్నారు.

అక్కడే సెటిల్ అవుదామని ఎప్పుడూ అనుకోలేదని వెల్లడించారు. ఇక్కడకు వచ్చి ఏదైనా వ్యాపారం చేద్దామనుకున్నానని, అప్పుడు ఏదైనా లైసెన్స్ కావాలంటే ఏడాది సమయం పట్టేదని అన్నారు.

అందుకే తాను ఫిల్మ్ ప్రొడక్షన్‌లోకి దిగానని చెప్పారు. అప్పుడే తన అన్నయ్య వెంకట్, తనను సినిమాల్లో నటించమని సూచించాడని పేర్కొన్నారు. అప్పటి వరకు తనకు నటన మీద ఆసక్తి లేదని, కానీ అన్నయ్య చెప్పాక ఆలోచించానని తెలిపారు. 1986లో మొదటి చిత్రం 'విక్రమ్' విడుదలైందని, అది మంచి విజయం సాధించినప్పటికీ విమర్శలు వచ్చాయని అన్నారు. తనను నాన్న గారితో పోల్చి చూడటంతో విమర్శలు వచ్చాయని అన్నారు. సినిమాల్లో జీన్స్ వేసుకోవడం తనతోనే ప్రారంభమైందని గుర్తు చేసుకున్నారు.




## ఆస్ట్రేలియాలో 'పెద్ది' రికార్డు... తొలి చిత్రంగా అరుదైన ఘనత

- రామ్ చరణ్ 'పెద్ది' చిత్రానికి భారీ ఓవర్సీస్ రిలీజ్
- జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల
- ఆస్ట్రేలియాలోని అన్ని హోయిట్స్ లోకేషన్లలో రిలీజ్
- ఇలా విడుదలవుతున్న తొలి చిత్రంగా సరికొత్త రికార్డు
- ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లో ప్రత్యంగిరా ఓవర్సీస్ పంపిణీ

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, బుచ్చిబాబు సానా దర్శకత్వంలో వస్తున్న 'పెద్ది' చిత్రం విడుదల విషయంలో సరికొత్త రికార్డు సృష్టించింది. ఈ రూరల్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుండగా, ఓవర్సీస్‌లో ముఖ్యంగా ఆస్ట్రేలియాలో భారీ స్థాయిలో రిలీజ్ అవుతోంది. అక్కడి ప్రముఖ సినిమా చైన్ 'హోయిట్స్'కు సంబంధించిన అన్ని లోకేషన్లలోనూ విడుదల కానున్న తొలి చిత్రంగా 'పెద్ది' చరిత్ర సృష్టించనుంది.

ఈ చిత్రాన్ని ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఫిజీ దేశాల్లో ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ప్రత్యంగిరా ఓవర్సీస్ పంపిణీ చేస్తోంది. సాధారణంగా పెద్ద సినిమాలు కూడా ఎంపిక చేసిన కొన్ని హోయిట్స్ థియేటర్లలో మాత్రమే విడుదలవుతాయి. కానీ, 'పెద్ది' చిత్రాన్ని ఆస్ట్రేలియాలోని అన్ని హోయిట్స్ సెంటర్లలోనూ ప్రదర్శించనుండటం విశేషం. ఇది తెలుగు సినిమాకు అంతర్జాతీయంగా పెరుగుతున్న ఆదరణకు నిదర్శనమని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

ఈ సినిమాలో రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, కన్నడ స్టార్ శివరాజ్‌కుమార్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ భారీ విడుదల ప్రకటనతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి.



# శ్రేయస్ సంచలన బ్యాటింగ్... పంజాబ్ గెలిచింది, రేసులో నిలిచింది!



- కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ అజేయ సెంచరీతో పంజాబ్ ఘన విజయం
- ప్లేఆఫ్స్ రేసులో తమ ఆశలను సజీవంగా నిలుపుకున్న పంజాబ్ కింగ్స్
- ప్రభ్‌సిమ్రాన్‌తో కలిసి అయ్యర్ 140 పరుగుల కీలక భాగస్వామ్యం
- ఈ ఓటమితో పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థానానికి పరిమితమైన లక్నో
- సిక్సర్‌తో మ్యాచ్‌ను ముగించి, శతకాన్ని పూర్తి చేసుకున్న శ్రేయాస్

ఐపీఎల్ 2026 సీజన్‌లో పంజాబ్ కింగ్స్ తమ ప్లేఆఫ్స్ ఆశలను సజీవంగా నిలుపుకుంది. తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (51 బంతుల్లో 101 నాటౌట్; 11 ఫోర్లు, 5 సిక్సర్లు) వీరోచిత సెంచరీతో ముందుండి నడిపించాడు. లక్నోలోని ఏకానా క్రికెట్ స్టేడియంలో శనివారం జరిగిన ఈ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ 7 వికెట్ల తేడాతో లక్నో సూపర్ జెయింట్స్‌పై ఘన విజయం సాధించింది. 197 పరుగుల టార్గెట్ ను మరో రెండు ఓవర్లు మిగిలుండగానే ఛేదించింది. 18 ఓవర్లలో 3 వికెట్లకు 200 పరుగులు చేసి విజయభేరి మోగించింది. అయ్యర్ తన తొలి ఐపీఎల్ సెంచరీని నమోదు చేయడంతో పాటు, జట్టుకు మరపురాని విజయాన్ని అందించాడు. ఈ ఓటమితో లక్నో ఈ సీజన్‌లో పాయింట్ల పట్టికలో చివరి స్థానంలో నిలవడం ఖాయమైంది.

197 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన పంజాబ్ కింగ్స్‌కు ఆరంభంలోనే గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇన్నింగ్స్ మొదటి బంతికే ప్రియాన్ష్ ఆర్య (0) ఔట్ కాగా, కాసేపటికే కూపర్ కనోలీ (18) కూడా పెవిలియన్ చేరాడు. దీంతో పంజాబ్ 22 పరుగులకే 2 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ క్లిష్ట సమయంలో క్రీజులోకి వచ్చిన కెప్టెన్ శ్రేయస్ అయ్యర్, ప్రభ్‌సిమ్రాన్ సింగ్ (39 బంతుల్లో 69; 7 ఫోర్లు, 2 సిక్సర్లు)తో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. వీరిద్దరూ సంయమనంతో ఆడుతూనే, వీలు చిక్కినప్పుడల్లా బౌండరీలు బాదారు. ఈ క్రమంలో మూడో వికెట్‌కు 140 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పి మ్యాచ్‌ను పంజాబ్ వైపు తిప్పారు.

విజయం దిశగా సాగుతున్న దశలో ప్రభ్‌సిమ్రాన్ ఔటయ్యాడు. అప్పటికి పంజాబ్ విజయానికి 35 పరుగులు అవసరం కాగా, శ్రేయస్ అయ్యర్ పూర్తి బాధ్యత తీసుకున్నాడు. గేర్లు మార్చి దూకుడుగా ఆడిన అతను, మహ్మద్ షమీ వేసిన ఓవర్లో మూడు సిక్సర్లు బాది మ్యాచ్‌ను లాగేశాడు. చివరికి మరో భారీ సిక్సర్‌తో మ్యాచ్‌ను ముగించడమే కాకుండా, తన కెరీర్‌లో తొలి ఐపీఎల్ సెంచరీని స్టైల్‌గా పూర్తి చేసుకున్నాడు. ఒత్తిడిలో ఒక కెప్టెన్‌గా అతను ఆడిన తీరు అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంది.

అంతకుముందు టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 196 పరుగులు చేసింది. జాష్ ఇంగ్లిస్ (72), ఆయుష్ బదోని (43) రాణించడంతో లక్నో పోరాడగలిగే స్కోరును సాధించింది. అయితే, కేవలం ఐదుగురు రెగ్యులర్ బౌలర్లతో బరిలోకి దిగిన లక్నో, బౌలింగ్‌లో వైఫల్యం చెంది ఈ స్కోరును కాపాడుకోలేకపోయింది. కీలక సమయంలో వికెట్లు తీయలేకపోవడం, అయ్యర్ దూకుడును అడ్డుకోలేకపోవడం లక్నో ఓటమికి ప్రధాన కారణాలుగా నిలిచాయి.



## మహిళాభిమానికి క్షమాపణ చెప్పిన రోహిత్ శర్మ.. కారణమిదే!

తాను కలవలేదని ఏడ్చిన యువతి వీడియో వైరల్
ఆమెకు సారీ చెబుతూ వీడియో సందేశం పంపిన హిట్ మ్యాన్
వచ్చేసారి కోల్‌కతా వస్తే తప్పకుండా కలుస్తానని హామీ
రోహిత్ స్పందనతో యువతి ఆనందం

టీమిండియా స్టార్ క్రికెటర్ రోహిత్ శర్మ తన మంచి మనసును మరోసారి చాటుకున్నాడు. తనను కలవలేకపోయానని ఓ యువతి కన్నీళ్లు పెట్టుకున్న వీడియో చూసి చలించిపోయాడు. ఆమెకు క్షమాపణ చెబుతూ ప్రత్యేకంగా ఓ వీడియో సందేశాన్ని పంపించాడు. వచ్చేసారి కోల్‌కతా వచ్చినప్పుడు తప్పకుండా కలుస్తానని హామీ ఇచ్చి ఆమెను ఆనందంలో ముంచెత్తాడు.

### అసలేం జరిగిందంటే..!

ఇటీవల కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా ముంబయి ఇండియన్స్, కేకేఆర్ జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్ కోసం వచ్చిన రోహిత్‌ను చూసేందుకు జినియా అనే యువతి స్టేడియానికి వచ్చింది. తన అభిమాన క్రికెటర్‌ను కలవడం తన కల అని, గంటల తరబడి ఎదురుచూసింది. డ్రెస్సింగ్ రూమ్ నుంచి ఆటగాళ్లు బయటకు వస్తున్నప్పుడు, రోహిత్‌ను చూసి 'రోహిత్ భాయ్' అంటూ గట్టిగా అరిచింది. అయితే, అక్కడి అభిమానుల శబ్దంలో ఆమె పిలుపును రోహిత్ గమనించకుండా వెళ్లిపోయాడు. దీంతో తీవ్ర నిరాశకు గురైన ఆ యువతి కన్నీరు పెట్టుకుంది. ఈ దృశ్యాన్ని ఆమె బంధువు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా, అది కాస్తా వైరల్ అయింది.

ఈ వీడియో రోహిత్ శర్మ దృష్టికి చేరింది. అభిమాని బాధను చూసి హిట్ మ్యాన్ స్పందించాడు. "హాయ్ జినియా! నిన్ను ఈడెన్ గార్డెన్స్‌లో కలవలేకపోయినందుకు క్షమించు. నీ వీడియో చూశాక నాకూ బాధేసింది. కొన్నిసార్లు అభిమానుల రద్దీలో ఎవరు పిలుస్తున్నారో గుర్తించడం కష్టమవుతుంది. వచ్చేసారి కోల్‌కతా వచ్చినప్పుడు నిన్ను తప్పకుండా కలుస్తాను" అని చెబుతూ ఓ వీడియో విడుదల చేశాడు. ఈ వీడియో చూసిన జినియా ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి.

# నష్టపోయిన ప్రతి రైతుకు పంటల బీమా చెల్లించాలి

- స్థానిక నాయకులు చిత్తశుద్ధితో రైతాంగాన్ని ఆదుకునే ప్రయత్నం చేయాలి
- దెబ్బతిన్న అరటి పంటను పరిశీలించిన ఎంపీ అవినాష్ రెడ్డి



**పులివెందుల - సూర్య వాస్తవం :** గురువారం రాత్రి వీచిన పెను గాలులకు తీవ్రంగా దెబ్బతిన్న అరటి పంట రైతాంగానికి పంటల బీమా చెల్లించి ఆదుకోవాలని, ఈ ప్రాంత స్థానిక నాయకులు కూడా రైతాంగ సమస్యలపై చిత్తశుద్ధితో పనిచేసే రైతాంగాన్ని ఆదుకునే ప్రయత్నం చేయాలని శనివారం దెబ్బతిన్న పొలాల పరిశీలనలో జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రాత్రి గాలివాన బీభత్సానికి లింగాల మండలం మురారిచింతల గ్రామంలో క్షేత్రస్థాయిలో నష్టపోయిన పంట పొలాలను పరిశీలించి బాధిత రైతులతో మాట్లాడి పంట నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు తక్షణ పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగాల, వేముల మండల పరిధిలో గాలివాన బీభత్సానికి సుమారు 2000 ఎకరాలలో పంట నష్టపోయి ఎకరాకు ఆరు లక్షల చొప్పున రైతాంగం నష్టపోవడం జరిగిందని గడచిన కొద్ది కాలంగా రైతాంగం అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని నీటి సమస్య, గిట్టుబాటు ధర నేడు ప్రకృతి ప్రళయానికి రైతు కుదేలు కావడం జరిగిందని, ప్రభుత్వం తక్షణమే ముందుకు వచ్చి ఇన్పుట్ సబ్సిడీ చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని గడచిన సంవత్సరం మార్చి మాసంలో ఇదే తరహా నష్టం వాటిల్లడం జరిగిందని, అరటిపంట వెదర్ బేస్డ్ క్రాప్ ఇన్సూరెన్స్ పథకం కింద నమోదు కావడం జరిగిందని ఈ పంటల నష్టపరిహారానికి గాలి వీచే తీవ్రతను బట్టి నష్టపరిహారాన్ని చెల్లించడం జరుగుతుందని దురదృష్టం కొద్దీ వెదర్ బేస్డ్ యూనిట్లు సరిగా పనిచేయడం లేదని ఇది రైతు తప్పిదం కాదని ప్రభుత్వ నిర్వహణలోపమని గత సంవత్సరంలో కూడా వెదర్ బేస్డ్ యూనిట్లు సరిగా పనిచేయునప్పటికీ ఇఫ్కో టోక్యో ఇన్సూరెన్స్ కంపెనీకి పంట నరిహా పంట నష్ట పరిహారం చెల్లించాలంటూ జిల్లా కలెక్టర్ ఆదేశించడం జరిగిందని నేడు కూడా వెదర్ బేస్డ్ యూనిట్లు పనిచేయని కారణంగా అదే తరహా నష్ట పరిహారాన్ని రైతాంగానికి చెల్లించాలని లేనిపక్షంలో రైతుల తరఫున పోరాడేందుకు వైఎస్ఆర్సిపి పార్టీ ముందుంటుందని అదేవిధంగా స్థానిక నాయకులు కూడా రైతాంగ సమస్యను దృష్టిలో ఉంచుకొని వారికి ఉపశమనం కలిగించే చర్యలను ప్రభుత్వం తీసుకునే విధంగా ప్రయత్నించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లింగాల మండల వైకాపా నాయకులు, రైతాంగం మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడే చేతులకు విజయం ఎప్పటికీ వెంట ఉంటుంది

- జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను అభినందించిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్




**శ్రీ సత్యసాయి బ్యూరో - సూర్య వాస్తవం:** ఏ రంగంలోనైనా కష్టపడే వారికి విజయం ఎప్పటికీ వెంటే ఉంటుందని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు.జాతీయ స్థాయిలో అద్భుత ప్రతిభ కనబరిచి, తమ కృషి, పట్టుదల, క్రమశిక్షణతో మన కదిరి ప్రాంతానికి, మన రాష్ట్రానికి, మన దేశానికే గౌరవం తీసుకొచ్చిన జూనియర్ క్రీడాకారులను కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ శనివారం సన్మానించారు. అంతే కాకుండా ముగ్గురు క్రీడాకారులకు ఒక్కొక్కరికి ఎమ్మెల్యే తన స్వంత నిధులతో 50వేల రూపాయలు విలువ చేసే కిట్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు అనేవి కేవలం గెలుపోట ములకే పరిమితం కావు. అవి మనిషిలో ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని, క్రమశిక్షణను, జట్టు భావనను పెంపొందిస్తాయన్నారు . ప్రతి విజయం వెనుక ఎన్నో గంటల సాధన, ఎన్నో త్యాగాలు, ఎన్నో కష్టాలు దాగి ఉంటాయని.. ఆ కష్టాన్ని జయించి జాతీయ స్థాయిలో నిలవడం చిన్న విషయం కాదన్నారు.మన క్రీడాకారులు సాధించిన విజయాలు మరెందరో పిల్లలకు , యువతకు స్ఫూర్తిదాయకం. మీ పట్టుదల, మీ కృషి చూసి ఇంకా ఎంతో మంది పిల్లలు క్రీడల వైపు అడుగులు వేస్తారని తాను నమ్ముతున్నానని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు కిట్ బ్యాగులను బహుకరించడం కేవలం ఒక బహుమతి మాత్రమే కాదు, ఇది మీ ప్రతిభకు గుర్తింపు, మీ భవిష్యత్ ప్రయాణానికి ప్రోత్సాహం, ఇంకా మరిన్ని విజయాలను సాధించాలనే ఆశీస్సుల ప్రతీక. జాతీయ స్థాయిని దాటి అంతర్జాతీయ స్థాయిలో కూడా భారతదేశ జెండాను ఎగురవేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని కందికుంట వెంకట ప్రసాద్ పిల్లలకు ఆశీర్వాదాలు అందించారు. మీ విజయ ప్రయాణంలో మీ కుటుంబ సభ్యులు, సి ఆర్ సి సభ్యులు అందించిన సహకారం కూడా ఎంతో గొప్పదని వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తారని అందుకు తనవంతు సంపూర్ణ సహకారం అందిస్తానని క్రీడాకారులకు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించినందుకు క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు హృదయపూర్వక అభినందనలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి శివన్నా రాయణ స్వామి ఆర్డీవో వివిఎస్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ పాఠశాల వద్దు.. ప్రభుత్వ బడులే ముద్దు

- విద్యార్థి సంఘాల నినాదం




**ఉరవకొండ- సూర్య వాస్తవం:** విద్యార్థి సంఘాలు (యు ఎస్ ఎఫ్ ఐ, పి ఎస్ ఎఫ్ ) చేపట్టిన ఈ కార్యక్రమం చాలా అభినందనీయం. ప్రభుత్వ బడులే ముద్దు" అనేది కేవలం ఒక నినాదం మాత్రమే కాదు... మన విద్యా వ్యవస్థలో క్షేత్రస్థాయి వాస్తవాలను, పేద-మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించే ఒక బలమైన సామాజిక పిలుపు. ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీకి వ్యతిరేకంగా, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలనే లక్ష్యంతో విద్యార్థి సంఘాలు ఈ నినాదాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నాయి. ఈ నినాదం వెనుక ఉన్న ముఖ్య ఉద్దేశాలు. ప్రస్తుత పరిస్థితులను పరిశీలిస్తే కార్పొరేట్ విద్యా సంస్థల దోపిడీ పెరుగుతున్న ప్రస్తుత రోజుల్లో, ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతను సమాజానికి చాటిచెప్పడం చాలా అవసరం. ఈ పోస్టర్ ఆవిష్కరణ సందర్భంగా వక్తలు పంచుకున్న ముఖ్యమైన ప్రభుత్వ విద్యా సంస్థలను కాపాడుకోవడం కేవలం ప్రభుత్వం బాధ్యత మాత్రమే కాదు, సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత. విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రతి బిడ్డకు ఉచిత, నాణ్యమైన విద్యను అందించే వసతులు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నాయి. అనుభవజ్ఞులైన, అర్హత కలిగిన ఉపాధ్యాయులు ప్రభుత్వ బడుల్లోనే ఉంటారు కాబట్టి, పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు వారిని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలి. కార్పొరేట్ పాఠశాలల మితిమీరిన ఫీజుల భారాన్ని తట్టుకోలేకపోతున్న పేద, మధ్యతరగతి కుటుం బాలకు ఈ రకమైన అవగాహన సదస్సులు, పోస్టర్ ఆవిష్కరణలు ఎంతో మేలు చేస్తాయి. విద్యా వ్యవస్థలో మార్పు కోసం క్షేత్రస్థాయిలో ఇలాంటి ప్రయత్నాలు మరింత జరగాల్సిన అవసరం ఉంది.ప్రైవేట్ పాఠశాలలతో పోలిస్తే, ప్రభుత్వ పాఠశాలల్లో ఉండే ఉపాధ్యాయులు అత్యంత ప్రతిభా వంతులు, కఠినమైన పోటీ పరీక్షలు (డిఎస్సి /టెట్ ) రాసి ప్రభుత్వ ఉద్యోగం సాధించినవారు. వాదన: ఇంతటి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్న ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య దొరుకుతుందని, తల్లిదండ్రులు ప్రైవేట్ మోజు వీడి ఇక్కడ చేర్పించాలని సంఘాలు కోరుతున్నాయి.

# మహిళల భద్రతపై గ్రామసభ



**శింగనమల- సూర్య వాస్తవం :** శింగనమల మండలం చక్రాయిపేట పంచాయితీలోని సీ.బండమీదపల్లి గ్రామంలో అనంతపురం జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించినట్లు శింగనమల సీఐ కౌలుట్లయ్య తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐ కౌలుట్లయ్య మాట్లాడుతూ మహిళలు, చిన్నారుల భద్రతపై అవగాహన చేశామని ముఖ్యంగా స్త్రీరక్ష పోర్టల్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. శక్తి యాప్, మహిళా రక్షణ చట్టాలపై అవగాహన కల్పించారు. ఆపదలో ఉన్న మహిళల భద్రత, రక్షణ కోసం ప్రభుత్వం ఈ యాప్ ను రూపొందించిందని, మహిళలు తమ సెల్ ఫోన్లలో యాప్ డౌన్లోడ్ చేసుకుని ఎలా రక్షణ పొందవచ్చో తెలియజేశారు. సైబర్ నేరగాళ్ల వలలో చిక్కకుండా పలు సైబర్ మోసాలపై అప్రమత్తం చేశారు. అంతేకాకుండా నేరాల జోలికెళ్లరాదని అక్రమ మద్యం, మట్కా, పేకాట, గుట్కా, తదితర చట్టవ్యతిరేక కార్యకలాపాల జోలికెళ్లొద్దని సూచించారు. రోడ్డు ప్రమాదాల నియం త్రణ, సైబర్ నేరాలు, గంజాయి అనర్థాలపై చైతన్యం చేశారు. ఫ్యాక్షన్ జోలికి వెళ్ళి నష్టపోకూడదని తెలియజేశారు.గ్రామాలలో ప్రశాంతంగా జీవించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐ కౌలుట్లయ్యతోపాటు పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అన్నదానం నిర్వహించిన జె. రామ్ చరణ్ యాదవ్



**శింగనమల- సూర్య వాస్తవం :** అనంతపురం జిల్లా శింగనమల మండలం జాతీయ రహదారి, అమరావతి రోడ్డు శింగనమల క్రాస్‌లో శ్రీ ఋష్య శృంగమహాముని, శ్రీ గంపమల్లయ్య స్వామి మరియు శ్రీ రంగరాయలు వారి జ్ఞాపకార్థంగా 47 వ శనివారం అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం లో జె. రామ్ చరణ్ యాదవ్ మాట్లాడుతూ 47 వారాలు అన్నదాన కార్యక్రమానికి సహక రించిన భక్తులందరికీ ఆ స్వామి వారి ఆశీస్సులు ఉండాలని కోరు కుంటున్నాను అని అన్నారు. ఈరోజున శ్రీ ఋష్య శృంగ మహాముని, శ్రీ గంప మల్లయ్య స్వామి జ్ఞాపకార్థం స్వామి వారికి పూజాకార్యక్రమాలు నిర్వహించి అనంతరం రామ్ చరణ్ యాదవ్ మాట్లాడుతూ ఈరోజు అన్నదాత శింగనమల మండలం శింగనమల గ్రామానికి చెందిన ఈనాడు నాగరాజు వారికి వారి కుటుంబానికి ఆ స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సింగనమల ఎంపీడీవో భాస్కర్ రాయల్ పాల్గొనడం జరిగింది. ఈ 47 వారాలు అన్నదాన కార్యక్రమానికి స్వామివారి భక్తుడు గోవింద రాయుని పేట గ్రామానికి చెందిన ఏకుల ఆది నరసింహులు టమోటాబాక్స్, కూర గాయలు అందిస్తున్నారు. అలాగే అనంతపురం కాయగూరల బాబయ్య పచ్చిమిరప కాయలు అంది స్తున్నారు. అలాగే 47 వారాల అన్నదాన కార్యక్రమానికి సహ కరించిన భక్తులందరికీ ప్రత్యేకంగా ధన్యవాదములు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దమట్లగొంది సురేంద్ర యాదవ్,చక్రాయపేట శివారెడ్డి, బండ మీదపల్లి కాయల రవి, గురు స్వామి, ఆనంద్, పట్రా నారాయణస్వామి, బోయ సూరి, గొల్లసీన, డి. ఆది తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో శింగన మల మండలం మరియు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. భక్తులందరికీ ఆ శ్రీ ఋష్య శృంగ మహాముని,శ్రీ గంప మల్లయ్య స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నామని తెలిపారు.

# బైక్ దొంగల ముఠా అరెస్ట్

- నాలుగు ద్విచక్ర వాహనాలు స్వాధీనం

**తాడిపత్రి - సూర్య వాస్తవం :** పట్టణంలో వరుస ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. అడిషనల్ ఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి ఆదేశాల మేరకు పట్టణంలో పోలీసులు ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో ఒక టీ స్టాల్ వద్ద అనుమానాస్పదంగా కనిపించిన ముగ్గురు వ్యక్తులను సీఐ శివగంగాధర్ రెడ్డి, ఎస్సై ధరణి బాబులు తమ సిబ్బందితో కలిసి అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వివరాలు: తాడిపత్రికి చెందిన మహ బూబ్ బాషా, శివప్రసాద్, మరియు ఈరన్నలుగా గుర్తించారు. స్వాధీనం చేసుకున్న సొత్తు: నిందితుల వద్ద నుంచి 4 ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు పోలీ సులు వెల్లడించారు. వాహనదారులు తమ వాహనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా అధికారులు సూచించారు.



PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS ADDRESS : # DOOR NO-4-29-A-19-12-, DONTHI STREET, MADANAPALLI, ANNAMAYYA, CHITTOOR, ANDHRA PRADESH - 517325. CELL : 9948461699 ( ASSOCIATE EDITOR -Mohammad Shafi Ahamad )